తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

23-3-2026 సోమవారం సంపుటి: 32 సంచిక: 51 పేజీలు: 8+4 వెల: 6.50

AM/NS INDIA






## శంకుస్థాపన మహోత్సవం

AM/NS INDIA సమీకృత ఉక్కు పరిశ్రమ, రాజయ్యపేట, అనకాపల్లి, ఆంధ్రప్రదేశ్

23 మార్చి 2026, సోమవారం



శ్రీ నరేంద్ర మోదీ
గౌరవ భారత ప్రధాని

శ్రీ నారా చంద్రబాబునాయుడు
గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

అవసరమయ్యే దాదాపు 700 రకాలకు పైగా ఉక్కు ఉత్పత్తులు తయారు చేసే అంతర్జాతీయ అగ్రగామి ఉక్కు ఉత్పత్తిదారులు అర్సెలార్ మిట్టల్ మరియు నిప్పాన్ స్టీల్స్ సంయుక్త భాగస్వామ్య సంస్థ AM/NS India, భారత ఉక్కు మంత్రిత్వ శాఖ నుంచి గ్రీన్ స్టీల్ సర్టిఫికేషన్ పొందిన సమీకృత ఉక్కు పరిశ్రమ ఇది. సురక్షితమైన, నూతన ఆవిష్కరణలతో కూడిన సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా పని చేసే సంస్థ ఇది.

**ఈ బృహత్ ప్రాజెక్టు తొలి దశ:**

- **రూ.70,000 కోట్లకు పైగా పెట్టుబడి**తో ఎన్నో ప్రత్యేకతలు ఉన్న గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టు ఇది.
- **8.2 MTPA సామర్థ్యంతో** అధునాతన భారత దేశానికి ఉపకరించే నూతన ఉక్కు ఉత్పత్తి.
- **1,00,000 మందికి** ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి కల్పన.




SMARTER STEELS
BRIGHTER FUTURES

#ChooseSpeedChooseAP



ఆదివారం మగ్గం నేస్తున్న మంత్రి సవిత

# చేనేతల అభివృద్ధి, సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ: మంత్రి సవిత

**విజయవాడ.మార్చి 22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని చేనేత కళాకారుల అభివృద్ధి, సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమం, చేనేత, జౌళి మంత్రి ఎస్. సవిత తెలిపారు, స్థానిక శేషసాయి కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న గాంధీ బునకర్ మేళా (జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన) - 2026ను సాయంత్రం రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమం, చేనేత, జౌళి శాఖా మంత్రి ఎస్. సవిత సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి ఎస్. సబిత మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల మేరకు చేనేత రంగానికి పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. చేనేత కార్మికుల కష్టాలను గుర్తించిన ప్రభుత్వం, వారికి అన్ని విధాలా అండగా నిలుస్తోందన్నారు. చేనేత రంగ అభివృద్ధి కోసం ముడి సరుకులపై సబ్సిడీ, నెట్ ఫండ్ అందజేస్తూ, ఆధునిక డిజైన్లపై శిక్షణ అందిస్తున్నామన్నారు. పనిముట్ల కొనుగోలుకు 90 శాతం వరకు సబ్సిడీ కల్పించడం ద్వారా కార్మికుల ఉత్పాదకతను పెంచుతున్నామన్నారు. వన్ డిస్ట్రిక్ట్ - వన్ ప్రొడక్ట్ పథకం కింద రాష్ట్రానికి వచ్చిన 10 అవార్డులలో 4 అవార్డులు చేనేత రంగానికే దక్కడం విశేషం అన్నారు. ఈ ప్రదర్శనలో రాష్ట్రంలోని వెంకటగిరి, ధర్మవరం,ఉప్పాడ, మంగళగిరి, పొందూరు, చీరాల, పెడన, మాధవరం, మదనపల్లి ప్రాంతాల చేనేత కళాకారులు, దేశవ్యాప్తంగా ఇక్కడ 112 స్టాల్స్ ఏర్పాటు చేస్తే అందులో రాష్ట్రానికిచెందినవి 47 స్టాల్స్ ఉన్నాయన్నారు. ఎన్నికల హామీ మేరకు 50 ఏళ్లు నిండిన చేనేత కార్మికులకు నెలకు 4,000 పెన్షన్ అందజేస్తున్నామన్నారు. అదేవిధంగా ఏప్రిల్ 1 నుండి చేనేతలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్ మగ్గాలకు 500 యూ నిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తు న్నామన్నారు.

# ఇజ్రాయెల్ అణుకేంద్రాలపై ఇరాన్ దాడులు

>> ఇప్పటివరకూ అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు తమ దేశంలోని 88 వేల ఆవాసాలపై దాడులుచేసాయని, అందుకు ప్రతీకారం తప్పదని ఇరాన్ హెచ్చరించింది. బాగ్దాద్‌లోని ఇరాకి నిఘా కేంద్రంపై దాడి జరిగింది. ఒకఅధికారి కూడా చనిపోయినట్లు ఇరాక్ ప్రకటించింది. ఇదిలా ఉంటే హార్మూజ్ జలసంధిని పునరుద్ధరించకపోతే ఇరాన్‌లోని భారీ విద్యుత్‌కేంద్రాలన్నింటిపైనా దాడులుచేస్తామని, 48 గంటల్లో హార్మూజ్‌ను పునరుద్ధరించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇచ్చిన



అల్టిమేటమ్‌పై ఇరాన్‌కూడా అదే స్థాయిలోస్పందించింది. అమెరికా మిత్రదేశాల్లోని జలశుద్ధికేంద్రాలు, పర్యాటక స్థావరాలే లక్ష్యంగా దాడులుచేస్తామని హెచ్చరించింది. మరోవైపు అమెరికా యుద్ధం ముగింపువైపే ఆసక్తి చూపుతోంది. ఆయుధ సంపద కరిగిపోవడం, మరిన్ని కొత్త ఆయుధాలకు భారీ నిధులు అవసరమని సెంట్‌కామ్ ఇప్పటికే ప్రతిపాదనలుచేయడం, దీనికితోడు స్వదేశంలోనే ఇరాన్‌పై యుద్ధం పట్ల అమెరికాలో విముఖత పెరుగుతుండటం వంటివి ట్రంప్ యుద్ధవిరమణకు చర్చలవైపు మళ్లించింది. యుద్ధం మొదలైఆదివారానికి 23 రోజులు దాటినప్పటికీ ఎక్కడా తగ్గుతున్న దాఖలాలు కనిపించడంలేదు. ఇపుడు కొత్తగా ఇంధన కేంద్రాలు టార్గెట్ అవుతున్నాయి.

ఇజ్రాయెల్‌ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ఆదివారం అరద్‌లోని ఇరాన్‌క్షిపణి దాడిచేసని ప్రాంతాన్ని సందర్శించారు. గడచిన 48 గంటల్లో కూడా ఇరాన్ పౌర నివాసప్రాంతాలను టార్గెట్‌గాచేసిందని, సామూహిక హత్యలను అస్త్రంగా మలుచుకుంటోందని నెతన్యాహు ఆరోపించారు. జెరూసలెంలో మతపరమైన కేంద్రాలపైనా దాడులుచేస్తోందని ఆరోపించారు. ఇపుడు ఖండాంతర క్షిపణులను నాలుగువేల కిలోమీటర్లదూరంలోని డీగో గార్షియపై కూడా ప్రయోగిస్తోందని అన్నారు. ఇప్పటికే యూరోపియన్ దేశాలు, సైప్రస్‌పైనా దాడులుచేసాయని, అంతర్జాతీయ రవాణారూటును నిలిపివేసి ప్రపంచాన్ని మొత్తం తమ గుప్పిట్లోకి తీసుకోవాలనిచూస్తోందని, ప్రపంచాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తోందని ఆరోపించారు. ఇందులోభాగంగానే ఇపుడు సమర్థుడైన కొత్త మధ్యవర్తికోసం అమెరికా అన్వేషిస్తోంది. నాతాంజ్‌లోని అణుశుద్ధికేంద్రంపై దాడి జరిగినప్పటికీ చుట్టుపక్కల్లో రేడియేషన్‌ప్రభావం ఏమీ లేదని అంతర్జాతీయ అణు ఏజెన్సీ ఛీఫ్ చెప్పడంతో ఇరాన్‌ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. అలాగే డిగోగార్షియాలపై మేం దాడిచేయలేదని తమ క్షిపణులన్నీ రెండువేల కిలోమీటర్లపరిధిలోనివేనని ఇరాన్‌ప్రకటించింది.

ఇదిలా ఉంటే ట్రంప్ ఇచ్చిన 48 గంటల గడువు ప్రకటనకు ముందే ఇరాన్ సంచలనప్రకటన విడుదలచేసింది. శత్రుదేశాలు మినహా మిగిలిన అన్ని దేశాల నౌకలు హార్మూజ్‌నుంచి వెళ్లేందుకు అనుమతిస్తున్నట్లుప్రకటించింది. ఆదిశగానే ఏర్పాట్లుచేసుకోవాలని వెల్లడించింది. అమెరికా, గల్ఫ్‌దేశాల నౌకలను మాత్రం అడ్డుకుంటామని, ఉల్లంఘించి వెళ్లాలనుకుంటే పేల్చివేస్తామని ఇరాన్ ఐఆర్‌జిసి ప్రకటించింది. ఇదిలా ఉంటే హార్మూజ్‌జలసంధిని తెరిపించేక్రమంలో అమెరికాకు మద్దతుగా బ్రిటన్ అణుజలాంతర్గామిని పంపిస్తోంది. హార్మూజ్ జలసంధికి సమీపంలోనే ఈనౌకను లంగర్‌వేసారు. అదేవిధంగా భారత్‌కు వచ్చే నౌకలన్నింటికీ హార్మూజ్‌జ లసంధిలో ఎలాంటి ఆందోళన ఎదురుకాలేదు. భారత్‌కు సజావుగా నౌకల రాకపోకలు కొనసాగాయి.

# 25న జీవన్ రెడ్డి రాజీనామా

**హైదరాబాద్,మార్చి 22,ప్రభాతవార్త:**"ఆత్మాభిమానం చంపుకొని, అవమానాలను భర్తిస్తూ పార్టీలో కొనసాగలేను.మీకో దండం మీ పార్టీకోదండం, పార్టీలో గౌరవం లేని చోట ఉండటం కంటే బయటకు రావడమే మంచిదని నిర్ణయించుకున్నాను." అంటూ నిన్న మంత్రులకు తెగేసి చెప్పిన జీవన్‌రెడ్డి మార్చి 25న తన భవిష్యత్ కార్యకర్తలతో సమావేశం కాబోతున్నారు. 1984 నుంచి కాంగ్రెస్ పార్టీలో ఆయన కొనసాగుతూ వస్తున్నారు. 1983లో ఎన్టీఆర్ క్యాబినెట్‌లో ఎక్సైజ్‌శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టారు.నాదెండ్ల భాస్కర్‌రావు మంత్రి వర్గంలో పంచాయతీరాజ్ మంత్రిగా పనిచేశారు. 1985లో కాంగ్రెస్ అభ్యర్థిగా జగిత్యాలలో పోటీ చేసి టిడిపి అభ్యర్థి గొడిశాల రాజేశం గౌడ్ చేతిలో ఓటమిపాలైనా ఆయన కాంగ్రెస్‌లోనే కొనసాగినారు. 1989లో జీవన్‌రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యేగా గెలిచి,1994లో ఓటమిపాలైనారు.అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే రాష్ట్ర చేనేత జౌళీశాఖ మంత్రిగా వ్యవహరించిన ఎల్.రమణ పార్లమెంట్ సభ్యుడిగా కరీంనగర్ నుంచి ఎన్నిక కావడంతో జరిగిన 1996లో జరిగిన ఉప ఎన్నికలలో ఆయన తిరిగి ఆయన గెలిచి 2009వరకు వైఎస్ఆర్ కేబినెట్‌లో రోడ్లు భవనాలుశాఖ మంత్రిగా పనిచేశారు. 2009లో ఎల్ రమణ చేతిలో ఓటమిపాలైనారు. 2014లో టిఆర్ఎస్ ప్రభంజనం ఎదిరించి జీవన్‌రెడ్డి విజేతగా నిలిచారు. 2018లో జరిగిన ఎన్నికలలో ఓటమిపాలైనప్పటికి ఆదిలాబాద్,కరీంనగర్,నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎన్నికలలో ఆయన ఎమ్మెల్సీగా గెలుపొందారు. 2023 శాసనసభ ఎన్నికలలో ఎమ్మెల్యేగా, 2024 నిజామాబాద్ లోక్‌సభ సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చినప్పటికి ఆయన ఓటమిపాలైనారు. దీనితో కాంగ్రెస్ జీవన్‌రెడ్డి నాయకత్వంపై విశ్వాసం కోల్పోయింది. జగిత్యాలలో బిఆర్ఎస్ నుంచి ఎన్నికైన డా.సంజయ్‌ను పార్టీలోకి తీసుకోవడంతో జీవన్‌రెడ్డికి ఆగ్రహం కలిగించింది. గత 20 నెలలుగా పార్టీ పిరాయింపులపై ఆయన పార్టీ అధినాయకత్వంపై విభేదిస్తూ వచ్చారు. ఇక పార్టీల ఇమడలేక ఆయన అనుచరులకు ఆదివారం పత్రికా ప్రకటనతో విజ్ఞప్తి చేశారు.నాలుగు దశాబ్దాలకుపైగా, నాతో కలిసి ప్రయాణం చేసిన రాజకీయ సహచరులు, కార్యాచరణ కోసం తనతో సమావేశం కావాలని కోరారు.

# ఇదో పరీక్ష.. పాస్ అవుదాం

>> గొలుసులను దెబ్బతీస్తున్న నేప థ్యంలో దేశీయంగా పెట్రోలియం, విద్యుత్, ఎరువుల లభ్యతను ప్రధాని నరేంద్ర మోడీ ఆది వారం కీలక సమీక్ష నిర్వహించారు. దేశవ్యాప్తంగా వనరుల పంపిణీ వ్యవస్థలో ఎక్కడా అంత రాయం కలగకూడదని అధికారులను ప్రధాని ఆదేశించారు. పెట్రోలియం ఉత్పత్తులు, ఎరువుల కొరత రాకుండా చూడటం ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత. వనరుల రవాణాకు సంబంధించి సమర్థవంతమైన లాజిస్టిక్స్ వ్యవస్థను నిర్వహించాలని ప్రధాని సూచించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల హెచ్చుతగ్గులను నిశితంగా గమనిస్తూ, వినియోగదారులకు, పరిశ్రమలకు భారం కలగకుండా తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.దేశవ్యాప్తంగా నిరంతర సరఫరా, సమర్థ పంపిణీపై మంత్రులతో ప్రధాని మోదీ చర్చించారు. గ్యాస్, పెట్రోల్ , ఎరువుల సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలన్న ప్రధాని, సరఫరాలో అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సంక్షోభ పరిస్థితులపై ప్రధాని మోదీ స్పందిస్తూ. ఇది మన దేశ సామర్థ్యానికి, సహనానికి ఒక కీలక పరీక్ష అని అభివర్ణించారు. పశ్చిమ ఆసియా సంఘర్షణ వల్ల తలెత్తిన ఇంధన సంక్షోభాన్ని అధిగమించేందుకు ప్రజా చైతన్యం, ప్రభుత్వ కృషి తోడవాలని ఆయన ఆకాంక్షించారు. సరఫరా గొలుసులో తలెత్తే అడ్డంకులను అధిగమించేందుకు నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన హామీ ఇచ్చారు. ప్రపంచ ఇంధన రవాణాలో దాదాపు 20 శాతం వాటా కలిగిన హార్మూజ్ జలసంధి ప్రస్తుతం ప్రధాన ఆందోళనకర అంశంగా మారింది. ఇరాన్ ఈ మార్గంపై పట్టు సాధించి నౌకల రాకపోకలను పరిమితం చేయడం వల్ల భారతదేశానికి చేరే చమురు సరఫరాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కొనసాగుతున్న దాడులు, ప్రతీకార దాడుల వల్ల ఈ కీలక జలమార్గం యుద్ధ భూమిగా మారింది. పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రధాని మోదీ దౌత్యపరమైన వ్యూహాలను కూడా అమలు చేస్తున్నారు. సంఘర్షణ మొదలైనప్పటి నుండి ఆయన సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, కువైట్, జోర్డాన్ వంటి గల్ఫ్ దేశాలతో పాటు ఫ్రాన్స్, మలేషియా, ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల అధినేతలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. ప్రాంతీయ శాంతిని పునరుద్ధరించడం ద్వారా ప్రపంచ ఇంధన భద్రతను కాపాడాలని భారత్ కోరుతోంది. అత్యవసర కేబినెట్ సమావేశానికి కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డా, శివరాజ్ సింగ్ చౌహాన్, నిర్మలా సీతారామన్, జైశంకర్, రామ్మోహన్ నాయుడు, హర్దీప్ సింగ్ పూరి, శరభానంద సోనోవాల్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్‌లు హాజరయ్యారు.

# ఎపిఐఐసి భూముల తొలగింపు

>> పట్టా భూములు ఉండగా వీటి మ్యుటేషన్ కు అనుమతించారు. రెవెన్యూ రికార్డులు, లేదా వెబ్‌ల్యాండ్‌లో ఏపీఐఐసీ పేరుమీద భూములను మార్చాలని ఆదేశించారు. తదుపరి చర్యలు తీసుకోవాలని సంబంధిత జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. సబ్ రిజిస్ట్రార్‌ల ద్వారా నిషేధిత జాబితా నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ మేరకు పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. పారిశ్రామిక అవసరాల కోసం ఏపీఐఐసీ కేటాయించిన 70 వేల ఎకరాల భూములు రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఏ కింద ఖనిషేధిత ఆస్తుల జాబితాఖిలో ఉన్నాయి. వీటివల్ల ఈ భూముల్లో పరిశ్రమలు స్థాపిస్తున్న వారు వారి ఆస్తులను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రుణాలు పొందలేకపోతున్నారు. అలాగే, అధికారికంగా భూ కొనుగోలు లేదా లీజు ఒప్పందాలు చేసుకోవడానికి వీలు పడకపోవడంతో పాటు, పరిశ్రమల నిర్మాణం పూర్తయ్యాక కూడా యాజమాన్య హక్కులపై అనిశ్చితి నెలకొంటోంది. ఈ సాంకేతిక ఇబ్బందుల వల్ల రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణం బాగా ఆలస్యమై, పెట్టుబడులు రావడం, స్థానికులకు ఉద్యోగాలు దొరకడం కష్టంగా మారింది.ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకుగాను ఏపీఐఐసీ భూములను 22ఏ జాబితా నుంచి తొలగించాలని ఇటీవల రాష్ట్ర మంత్రి మండలి కీలక నిర్ణయం తీసుకుంది. అందుభాగంగా రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయంతో పారిశ్రామికవేత్తలకు లైన్ క్లియర్ అవ్వడమే కాకుండా, బ్యాంకుల్లో లోన్లు తెచ్చుకుని ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయడానికి వీలవుతుంది.

# ఉపరితల ఆవర్తనం: నేడు వర్ష సూచన

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో ఈ నెల 23న పలు జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మరికొన్ని జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. సోమవారం నాడు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, బిఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంది. అలాగే బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడేటప్పుడు పొలాల్లో, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సూచించింది. ప్రజలు చెట్ల కింద నిలబడరాదని హెచ్చరించింది.

# అమెరికా మాపై దాడులు చేస్తే మేం భారత్‌పై దాడులు చేస్తాం

## పాకిస్థాన్ మాజీ దౌత్యవేత్త అబ్దుల్ బాసిత్



**కరాచి, మార్చి 22:** పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ పాకిస్థాన్ మాజీ దౌత్యవేత్త అబ్దుల్ బాసిత్ భారత్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. ఒకప్పుడు భారత్‌లో పాక్ హైకమిషనర్‌గా పని చేసిన ఆయన ఏకంగా భారత మెట్రో నగరాలపై అణు దాడులు చేస్తామంటూ బహిరంగ హెచ్చరికలు చేసారు. అమెరికా తమ అణు కార్యక్రమాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తే భారత్‌లో ఢిల్లీ, ముంబైలపై బాంబులు వేస్తామని చెప్పారు. తాజాగా నిర్వహించిన ఒక చర్చా కార్యక్రమంలో పాల్గొన్న అబ్దుల్ బాసిత్ అమెరికా లేదా ఇజ్రాయెల్ నుంచి పాకిస్థాన్‌కు ఏదైనా ముప్పు వాటిల్లితే భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటామనిఅన్నారు. ఒకవేళ అమెరికా మా అణు కార్యక్రమాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తే ప్రతీకారంగా మేం ఢిల్లీ, ముంబై వంటి భారత నగరాలపై బాంబులు వేస్తామని నోరు పారేసుకున్నారు. అమెరికాపై కోపాన్ని భారత్‌పై చూపించాలనడానికి ఆయన ఒక వితండ వాదం చేసారు. అమెరికా మాపై దాడిచేస్తే గల్ఫ్ దేశాల్లో ఉన్న వారి స్థావరాలపై గానీ, ఇజ్రాయెల్‌పై గానీ దాడులు చేయడం మాకు భౌగోళికంగా కష్టతరం కావచ్చు. భారత్‌ను లక్ష్యంగా చేసుకోవడం మాకు చాలా సులువు. మరో ఆలోచన లేకుండా భారత్‌పై దాడులకు దిగుతాం. ఇందుకు పాకిస్థాన్ ఏ మాత్రం వెనకాడదని బాసిత్ వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ తన అణుకార్యాచరణపరంగా ఆందోళన చెందుతోంది. ఈ క్రమంలో బాసిత్ ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. గతంలోనూ ఆయన కాశ్మీర్ అంశంపై, భారత విదేశాంగ విధానంపై అనేకసార్లు విషం చిమ్మారు.

# ఇక ప్లాస్టిక్ రోడ్లు!

>> పిట్టాడ రోడ్‌లో 9.2 కి.మీ, శ్రీకాకుళం జిల్లాలోని ఉప్పినివలస నుంచి హనుమపేట, ఓవీ పేట, చీడివలస మీదుగా గుట్టవల్లి వెళ్లే రోడ్డులో 7.30 కి.మీ., అనకాపల్లి జిల్లాలోని తుమ్మపాల నుంచి దిబ్బపాలెం, వూడేరు మీదుగా వెళ్లే ఏపీ రోడ్డులో 7.60 కి.మీ., డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో శివకోడు మానేపల్లి రోడ్‌లో 1 కి.మీ., పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరంఎల్‌వీఎన్ పురం రోడ్‌లో 2.60 కి.మీ., ఎన్టీఆర్ జిల్లాలో నందిగామ పొక్కునూరు రోడ్‌లో 5 కి.మీ., ప్రకాశం జిల్లాలోని పొదిలి మార్కాపురం రోడ్‌లో 5.7 కి.మీ., తిరుపతి జిల్లాలో బైరాజు కండ్రిగ రామాపురం రోడ్‌లో 4.10 కి.మీ. మేర ప్లాస్టిక్ రోడ్లు నిర్మించనున్నారు. ఇటీవలే వీటికోసం జిల్లాలవారీగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి, కాంట్రాక్ట్ సంస్థలను ఎంపిక చేశారు. సాధారణంగా రోడ్డు నిర్మించాక రెన్యువల్ పనులు ఐదేళ్ల చేస్తారు. ఈ క్రమంలో పాత రోడ్డు మీద తారు, బిటుమిన్‌తో కొత్త లేయర్ వేస్తారు. డానిష్ ఫైబర్ టెక్నాలజీలో బిటుమిన్ మిక్స్‌లో అరమిడ్, పాలియోలెఫిన్ అనే ఫైబర్‌ను కలుపుతారు. దీనిని డానిష్ అస్ఫాల్ట్ రీఇన్ఫోర్సింగ్ టెక్నాలజీగా పేర్కొంటారు. ఈ విధంగా వేసిన రోడ్డు బలంగా ఉండటమే కాకుండా, వర్షపునీరు దానిలోకి ఇంకకుండా డానిష్ ఫైబర్ అడ్డుకుంటుంది. దీనివల్ల రోడ్డు ఎక్కువ కాలం ఉపయోగంలో ఉంటుంది. ఈ విధానాన్ని డెన్మార్క్‌లో అభివృద్ధి చేశారు. ఆర్‌అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి నియోజకవర్గం బనగానపల్లె పరిధిలో గత సంవత్సరం జులైలో ముదిగేడుసంజామల రాకపోకలకు కి.మీ.లో ప్రయోగాత్మకంగా ఈ విధమైన రోడ్డు నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 16 రోడ్లలో ఈ టెక్నాలజీ వినియోగించనున్నట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. రోడ్డు చాలా కాలంపాటు మన్నికగా ఉండేందుకు, వర్షాలకు రోడ్డుపై నీరునిలిచినప్పటికీ ఆ నీరు రోడ్డులోపలికి ఇంకిపోకుండా ఉండేందుకుప్లాస్టిక్ తోడ్పడుతుంది. దీనికోసం ప్లాస్టిక్ టెక్నాలజీలో వృథాగా పడేసిన ప్లాస్టిక్‌ను బిటుమిన్‌మిక్స్‌లో కలిపి వినియోగిస్తారు. 2 టెక్నాలజీలతో వేసినరోడ్లకు 7 నుంచి 8 ఏళ్ల వరకు రెన్యువల్ చేయాల్సిన అవసరం ఉండదు.వర్షాల ధాటికి రోడ్లమీద ఏర్పడే గుంతలను పూడ్చేందుకు ఈ సంవత్సరం ఎకోఫిక్స్ రెడీమిక్స్‌ను ఉపయోగించనున్నట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. దీనికోసం స్టీల్ స్లాగ్ అనే వ్యర్థాన్ని ఉక్కు ఫాక్టరీల నుంచి సేకరించి, దానికి కొన్ని కెమికల్స్ జోడించి ప్రాసెస్ చేసి, తారు, కంకరతో కలిపి మోడిఫైడ్ బిటుమిన్‌గా మలుస్తారు. ఆ తర్వాత ఇలా తయారు చేసిన మిశ్రమాన్ని ఒక్కో సంచిలో 30 కిలోల వరకు నింపి పెడ్తారు. దీంతో గుంతలను పూడుస్తారు. ఈ ఎకోఫిక్స్ రెడీమిక్స్ వర్షాకాలంలో కూడా గుంతలను పూడ్చడానికి ఉపయోగపడుతుంది. ఈ టెక్నాలజీని రుముక గ్లోబల్ ఎకోఫిక్స్ అనే కంపెనీ సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఆర్‌ఆర్‌ఐ)తో కలిసి అభివృద్ధిచేసింది. గుజరాత్ రాష్ట్రంలోని సూరత్‌లో ప్లాంట్ ఏర్పాటుచేసి, అక్కడి నుంచి సరఫరా చేస్తుంది. తయారైన 6 నెలల్లో ఈ ఎకోఫిక్స్ రెడీ మిక్స్ మిశ్రమాన్ని వినియోగించాలి. ఆర్‌అండ్‌బీ అధికారులు ఈ ఏడాది 50 వేల బ్యాగుల రెడీమిక్స్ బ్యాగ్‌లను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతించింది. వీటిని మే నెలలో రాష్ట్రానికి రప్పించనున్నారు. జూన్ నుంచి వర్షాలతో పెద్దపెద్ద గుంతలు ఏర్పడిన చోట్ల దీనిని వినియోగించనున్నారు. ఒక్కో కేజీ ఎకోఫిక్స్ మిశ్రమానికి రూ.13చొప్పున వెచ్చిస్తున్నారు.



ఎదురెదురుగా ఢీకొన్న కార్లు

# యర్నగూడెం జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

## ముగ్గురు మృతి, నలుగురికి గాయాలు

**దేవరపల్లి,మార్చి 22ప్రభాతవార్త:**తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం యర్నగూడెం 16 నెంబర్ జాతీయ రహదారిలోని గండి చెరువు సమీపంలో ఫ్లైఓవర్ పై ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు ఘటనా స్థలంలోనే మరణించగా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.రాజమండ్రి వైపు నుండి ఏలూరు వైపు వెళుతున్న ఎట్టికా కారు అదుపుతప్పి డివైడర్ దాటి ఎదురుగా వస్తున్న మరొక కారు ను ఢీ కొట్టడంతో ఎట్టికా కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు మరొక కారులో ప్రయాణిస్తున్న ఒకరు మృతిచెందగా నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న దేవరపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.ఈ దుర్ఘటనలో కాకినాడకు చెందిన సియాదుల సత్యనారాయణ, మామిడాల నారాయణమూర్తి, ఏలూరుకు చెందిన మహమ్మద్ సయ్యద్ చిత్తి మరణించారు. కాకినాడకు చెందిన బళ్ల చిట్టిబాబు,యండకుదుటి విజయ, కోట్నీ వెంకటరావు, గొడుగుపాటి రాఘవులు గాయపడ్డారు.పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నెలాఖరుకు పోలవరం డయాఫ్రం వాల్ పూర్తి

>> ప్రకటించారని రామానాయుడు చెప్పారు. పోలవరం నిర్వాసితులకు సంబంధించి ఇప్పటివరకు ఇంటి నిర్మాణానికి 2,85,000 మాత్రమే చెల్లించేవారన్నారు. ఈ మొత్తాన్ని 3,57,000కు పెంచారని ఆయన చెప్పారు. అలాగే ఓ టి ఎస్ కింద అంటే కాలనీలో ఐదు సెంట్లు ఇళ్ల స్థలం అక్కర్లేకుండా వేరే చోటకి వెళదాం అనుకున్న వారికి అదనంగా ఇచ్చే లక్ష రూపాయాలను రెండు లక్షలకు పెంచినట్లు కూడా మంత్రి చెప్పారు. దీంతో ఓటీ ఎస్ మొత్తం 5.57 లక్షలకు పెంచిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదే అని అన్నారు.

# క్వాంటం దిశగా అడుగులు

>> రూపొందించామని, 15శాతం వృద్ధిరేటు నిలకడగా కొనసాగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. 2047 స్వర్ణాంధ్ర ద్వారా రాష్ట్రాభివృద్ధికి విజన్ రూపకల్పన చేశామని పేర్కొన్నారు. అమరావతిలో త్వరలో క్వాంటమ్ కంప్యూటర్ పనిచేయడం ప్రారంభిస్తుందని, విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతుందని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో మూడు రీజియన్లుగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడుతున్నట్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి తరువాత మరో పెద్ద ప్రాజెక్టు పోలవరం అని, 2019వరకు 72శాతం పనులు పూర్తి చేసినా గత పాలకులు దాన్ని పట్టించుకోక ధ్వంసం చేశారన్నారు. త్వరలోనే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని తెలిపారు. అత్యాధునిక టెక్నాలజీని అనుసంధానించి స్మార్ట్ సిటీగా, బ్లూ, గ్రీన్ రాజదాని నగర నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దడంలో ఎంతో కష్టపడ్డామని గుర్తు చేశారు. తాను ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొన్ని రోజుల్లోనే ఢిల్లీ వెళ్లి బిల్‌గేట్స్‌ను కలిశానని, భారతీయులకు గణితం, ఇంగ్లీష్ మీద ఉన్న పట్టును ఆయనకు వివరించడం జరిగిందన్నారు. నగరంలో మైక్రోసాఫ్ట్ కార్యాలయం ఏర్పాటు చేసేందుకు బిల్‌గేట్స్‌ను ఒప్పించామని, నాడు అమెరికా అధ్యక్షుడిగా ఉన్న బిల్ క్లింటన్ ఆహ్వానం లేకుండానే నగరానికి వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఆయనసూచనతోనే టోనీ బ్లెయిర్ సైతం హైదరాబాద్ నగరాన్ని సందర్శించాడని తెలిపారు. ఐటీనినగరంలో విస్తరించేందుకు మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయి చేతుల మీదుగా హైటెక్‌సిటీ ప్రారంభోత్సవం చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. శంషాబాద్ విమానాశ్రయం కోసం 5వేల ఎకరాలభూసేకరణ చేశామని, నల్సార్, ట్రిపుల్ ఐటీ వంటి ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలను తామేఏర్పాటు చేశామన్నారు. హైదరాబాదా తాగునీటి ఇబ్బందులను గుర్తించి కేవలం 9 నెలల్లోనే క్రిష్ణానది నీటిని నగరానికి తీసుకువచ్చి తాగునీటిసమస్యను పరిష్కరించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎస్‌బి అధికారులు, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికార పీఠంపై 8,931రోజులు

## పిఎం మోడీకి సిఎం చంద్రబాబు శుభాకాంక్షలు

**విజయవాడ,మార్చి 22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత చరిత్రలోనే సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న నేతగా అరుదైన ఘనత అందుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. దేశానికి 8,931రోజుల పాటు సేవ చేసి చారిత్రక మైలురాయిని చేరుకోవడంపై చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. 'భారత ప్రధాని నరేంద్ర మోడీకి నా హృదయపూర్వక అభినందనలు. ఈ అసాధారణ ఘనత, మన దేశ ప్రగతి, శ్రేయస్సు పట్ల ఆయనకున్న అంకిత భావానికి, దార్శనిక నాయకత్వానికి, అవిశ్రాంత నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. దేశాన్ని మరింత ఉన్నత శిఖరాలకు చేర్చే ఈ ప్రయాణంలో ఆయనకు మరింత శక్తి, మంచి ఆరోగ్యం, మరిన్ని విజయాలు కలగాలని మన స్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానంటూ చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

23-03-2026, సోమవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, శుక్లపక్షం, ఉత్తరాభాద్ర కార్తె
పంచమి సా.6.40
కృత్తిక రా.8.50
వర్జ్యం : ఉ.9.46-ఉ.11.15
దు.మ.12.38-మ.1.27, 2)మ.3.04-మ.3.53
శుభసమయం:ఉ.6.30-7.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** భాగస్వాములతో కలిసి చేసే స్పెక్యులేషన్ వ్యవహారాలకు దూరంగా ఉండండి. ఋణాలు చేస్తారు.

**వృషభం:** రాజకీయ సంబంధమైనటువంటి స్నేహాలు, పరిచయాలు వృద్ధిచెందుతాయి. నూతన విద్యావకాశాలు కలవు.

**మిథునం:** దీర్ఘకాలిక సమస్యలు చికాకు కలిగిస్తాయి. ఆస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కర్కాటకం:** పనులలో పురోగతి ఉంటుంది. సంతానంనకు విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.విలువైన వస్తువులు కొనుగోలు.

**సింహం:** ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. ఇంటిలో శుభకార్య ప్రస్తావన ఉంటుంది. స్థలాలు కొనుగోలు.

**కన్య :** పెండింగ్ కార్యక్రమాలు పూర్తిచేస్తారు. ఆర్థిక వ్యవహారాలు ఆశించిన రీతిలో ఉండవు. పరిశోధనలు ఫలిస్తాయి.

**తుల :** మాతృవర్గీయ బంధువుల ద్వారా ఆశించినటువంటి సహాయాన్ని పొందగలుగుతారు. కొత్త మిత్రులు పరిచయమవుతారు.

**వృశ్చికం:** కోర్టు కేసులు పరిష్కారమై ఊరట చెందుతారు. కుటుంబసభ్యులతో ఆనందంగా గడుపుతారు. వాహనసౌఖ్యం.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. ముఖ్యమైన వ్యవహారములను చక్కబెడతారు.

**మకరం:** ఆధునికత కన్న సనాతన సాంప్రదాయాలకు విలువనిస్తారు. ఆరోగ్యంలో క్రమవృద్ధి కనబడుతుంది.

**కుంభం:** అతికష్టం మీద ఋణ ప్రయత్నాలు కలసి వస్తాయి. ఉద్యోగాల పరంగా శ్రమ అధికంగా వుంటుంది.

**మీనం :** వ్యాపార విస్తరణకు అవసరమైన పెట్టుబడి విషయంలో స్తబ్దత నెలకొంటుంది. ఆరోగ్య విషయం జాగ్రత్త అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

23-3-2026 సోమవారం సంపుటి: 32 సంచిక: 51 పేజీలు: 8+4 వెల: 6.50


యర్నగూడెం జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం 2లో

చేనేతల అభివృద్ధి, సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ: మంత్రి సవిత

# క్వాంటం దిశగా అడుగులు



ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఐఎస్‌బి సమ్మిట్‌లో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

## 30యేళ్ల క్రితమే ఐటి రంగాన్ని అభివృద్ధి చేశా

## ఎపిలో 15% వృద్ధిరేటు సాధించాం

విశాఖకు గూగుల్‌డేటా సెంటర్ వస్తోంది

హైదరాబాద్‌ను గ్లోబల్‌సిటీగా మార్చడానికి ఎంతోకష్టపడ్డా

ఐఎస్‌బి సమ్మిట్‌లో సిఎం చంద్రబాబు

**హైదరాబాద్(గచ్చిబౌలి), మార్చి 22 ప్రభాతవార్త:** నేడు ప్రపంచం ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, స్పేస్ టెక్నాలజీ దిశగా అడుగులు వేస్తుందని, డ్రోన్లు, ఎయిర్ అంబులెన్సుల విస్తరణ వేగంగా జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మార్చడంలో తాము ఎంతో కష్టపడ్డామని కీలక వ్యాఖ్యలు చేశారు. గచ్చిబౌలిలోని ఇండియాన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బి)లో నిర్వహిస్తున్న సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్‌లో ఆదివారం చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన భవిష్యత్తు సాంకేతికత, ఏఐ వినియోగం, డేటా భద్రతపై మాట్లాడుతూ ఐటి రంగం ప్రాముఖ్యతను గుర్తించిన తాము 30 ఏళ్ల క్రితమే ఐటి రంగం మీద దృష్టి కేంద్రీకరించామని అన్నారు. నేడు డ్రోన్ టెక్నాలజీకి అత్యధిక ప్రాధాన్యత ఉందని, ప్రస్తుత యుద్ధాల్లో డ్రోన్ టెక్నాలజీని ప్రపంచం గమనిస్తుందన్నారు. ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా డేటా సెంటర్లు, పాలసీల రూపకల్పన చేపట్టడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలుపుతామన్నారు. విద్యుత్ సంక్షోభం నుంచి మిగులు విద్యుత్ సాధించే విధంగా నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పయనించిందని, ప్రస్తుతం గ్రీన్‌ఎనర్జీ, విండ్, సోలార్ విద్యుత్ రంగాలను ప్రోత్సహిస్తున్నామన్నారు. గ్రీన్ ఎనర్జీ వినియోగంలో దక్షిణ భారత్‌లోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉందన్నారు. 2014 నుంచి 2019మధ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చామని, నేడు మరోసారి అభివృద్ధి, సంక్షేమాలను ముందుకు తీసుకువెళ్తున్నట్లు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్ర స్థాయి ఆర్థికవ్యవస్థగా తీర్చిదిద్దేలా విజన్ డాక్యుమెంట్ >>2



ఆదివారం కేబినెట్ భేటీలో పాల్గొన్న ప్రధాని మోడీ. చిత్రంలో కేంద్రమంత్రులు, రాజ్‌నాథ్, అమిత్‌షా

# ఇదో పరీక్ష.. పాస్ అవుదాం

సరఫరా, పంపిణిలో అవరోధం లేకుండా చర్యలు తీసుకోండి

పెట్రోలు, గ్యాస్, ఎరువుల లభ్యతలో జాగ్రత్త వహించండి

అత్యవసర కేబినెట్ సమావేశంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మార్చి 22:** అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపకుండా కేంద్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ముఖ్యంగా పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న యుద్ధవాతావరణం ప్రపంచ సరఫరా >>2

## మోడీ@8931 8లో

## 'గేట్'లో ఎపి ట్రిపుల్ ఐటి విద్యార్థుల ప్రతిభ

**విజయవాడ మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ ఫలితాల్లో ఏపీ రాజీవ్‌గాంధీ విజ్ఞాన,సాంకేతిక విశ్వవిద్యాలయం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఇడుపులపాయ, ఒంగోలు, నూజివీడు, శ్రీకాకుళం క్యాంపస్‌లకు చెందిన మొత్తం 110 మంది విద్యార్థులు 1500లోపు ర్యాంకులు సాధించారు. నూజివీడు 42, ఇడుపులపాయ 34, ఒంగోలు 20, శ్రీకాకుళం క్యాంపస్‌లో 14మందికి ర్యాంకులు లభించాయి. వీరిలో కొందరికి గేట్ స్కోర్ ఆధారంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలు లభించే అవకాశంఉంది. 610మంది విద్యార్థులు గేట్‌లో ఉత్తీర్ణులయ్యారు. సుమారు 300 మందివిద్యార్థులకు ఐఐటీల్లో పీజీ ప్రవేశాలకు సీట్లు లభించే అవకాశం ఉన్నట్లు ఆర్జీయూకేటీఛాన్సలర్, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కొత్త మధుమూర్తి తెలిపారు. గేట్ స్కోర్ ఆధారంగా దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఐఐటీలు సహా పలు ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ఎంటెక్, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. కొన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఈ స్కోర్ ఆధారంగా ఉద్యోగాలు సైతంకల్పిస్తాయి.ఆర్జీయూకేటీ ఆధ్వర్యంలో ట్రిపుల్ ఐటీల్లో ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ ఇంజినీరింగ్ కోర్సు నిర్వహిస్తున్నారు.

## అమెరికా మాపై దాడులు చేస్తే మేం భారత్‌పై దాడులు చేస్తాం 2లో

# ఇజ్రాయెల్ అణుకేంద్రాలపై ఇరాన్ దాడులు



ఇజ్రాయెల్ అణుకేంద్రాలపై ఇరాన్ దాడి దృశ్యం

48గంటల్లో హార్ముజ్ జలసంధిని తెరవాల్సిందే: ట్రంప్

శత్రుదేశాల నౌకలు మినహా అన్నిటిని అనుమతిస్తాం: ఇరాన్

క్షిపణి దాడి కేంద్రాన్ని సందర్శించిన నెతన్యాహు

**టెహ్రాన్, జెరూసలెం, వాషింగ్టన్, మార్చి 22:** మధ్యప్రాచ్యంలో ఉధృతం అవుతున్న యుద్ధం ప్రపంచదేశాలను కలవరపరుస్తోంది. ఇరాన్ తన ఖండాంతర క్షిపణులతో కొనసాగిస్తున్న దాడులు అమెరికానుసైతం కలవరపెడుతున్నాయి. డిగోగార్షియాలోని యుఎస్ బేస్‌లపై దాడిక యత్నించింది. అంతేకాకుండా ఇజ్రాయెల్ లక్ష్యంగా తన దాడులు ముమ్మరంచేసింది. ఇజ్రాయెల్‌లోని డిమోనా నగరంలో ఉన్న అణుశుద్ధికేంద్రమే లక్ష్యంగా జరిపిన దాడిలో రెండు భవనాలు ధ్వంసం అయ్యాయి. అణుశుద్ధికేంద్రానికి కేవలం 20 కిలోమీటర్ల లోపే ఈ దాడులుజరిగాయి. ఇజ్రాయెల్‌లోనిమినీ ఇండియాగా పిలిచే ప్రాంతండిమోనా, అరద్‌నగరాలపై ఇరాన్ క్షిపణులు దాడిచేసాయి. 100 మందికిపైగా గాయపడ్డారు. ఇజ్రాయెల్‌పై జరిపిన దాడిలో సుమారు 80మందికిపైగా గాయపడినట్లు తేలింది. >>2

## కల్తీపాలు ఘటనలో 16కు చేరిన మృతులు

**రాజమహేంద్రవరం, మార్చి22,ప్రభాతవార్త ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లాప్రతినిధి:** తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం పట్టణంలో జరిగిన పాలు కల్తీ ఘటనకు సంబంధించిన ఆరోగ్య సమస్యల నేపథ్యంలో ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న పి నాగేశ్వరరావు (77)మృతి చెందారు.దీంతో ఈ సంఘటన లో మృతుల సంఖ్య 16కి చేరింది.మొత్తం 20మంది కల్తీ బాదితులుగా గుర్తించగా ఆరోగ్యం కుదుటపడి ఒకరు ఆసుపత్రి నుంచి డిస్ చార్చి కాగా మరో ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం మిగిలిన రోగుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షణలో ఉంచి, అవసరమైన అన్ని వైద్య చర్యలు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ సూచనల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని దగ్గరగా ఉండి పర్యవేక్షణ చేస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలియ చేశారు.

## దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి ఇక రాష్ట్రపండుగ

### మంత్రి సవిత

**విజయవాడ,మార్చి 22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ సంఘ సంస్కర్త, శెట్టిబలిజ సంఘ వ్యవస్థాపకుడు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నట్లు ఏపీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు.ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేసారు.ఇదే సందర్భంలో వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.

ఎన్నికలకు ముందు లోకేశ్ చేపట్టిన పాదయాత్రలో ఈ మేరకు హామీ ఇచ్చిన మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని మంత్రి సవిత వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ హామీని అమలు చేస్తామని లోకేశ్ అప్పట్లో ప్రకటించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. దీని ప్రకారం, ప్రతి ఏటా మార్చి 23న అన్ని ప్రభుత్వ శాఖలు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించనున్నాయి. కోనసీమ ప్రాంతానికి చెందిన స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి, శెట్టిబలిజ సమాజంలో విద్య, ఐక్యత, ఆత్మగౌరవం కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప సంస్కర్త. శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించి, 19వ శతాబ్దం తొలినాళ్లలోనే అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతగానో పాటు పడ్డారు.

విద్యయొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పి, సామాజిక చైతన్యానికి బాటలువేశారు. ఆయన సేవలను గౌరవిస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## నెలాఖరుకు పోలవరం డయాఫ్రం వాల్ పూర్తి

### జలవనరుల మంత్రి నిమ్మల



**విజయవాడ మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** 2027 నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా శరవేగంగా పనులు జరుగుతున్నాయని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.. పోలవరం పూర్తయ్యే లోపుగానే నిర్వాసితులకు పునరావాసం, పరిహారం చెల్లించే విధంగా ప్రణాళికతో పని చేస్తున్నామన్నారు. 2014-19లో చంద్రబాబు ముఖ్యమంత్రి ఉండగానే 700 కోట్ల రూపాయలు నిర్వాసితులకు అందజేసిన విషయాన్ని గుర్తుచేశారు. మళ్లీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, గడిచిన 21నెలలో 1940 కోట్లు నిర్వాసితులకు అందజేసి, వారికి అండగా నిలిచిన ఘనత చంద్రబాబు నాయుడికి దక్కుతుందన్నారు. 2025 సంక్రాంతికి 800 కోట్లు దీపావళి 914 కోట్లు, 2026 ఉగాది సందర్భంగా నేడు 226 కోట్లు వెరసి 1940 కోట్లు నిర్వాసితుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. పోలవరం ప్రాజెక్టుకి 2014-19 తెలుగుదేశం హయాంలో కేంద్ర నిధులు సకాలంలో రాలేకపోయినా అప్పటి తెలుగుదేశంప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ నుంచి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి, పనులు సాగించిందన్నారు. అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చు చేసిన 3880 కోట్లు జగన్ హయాంలో కేంద్రం రిఎంబర్స్‌చేయగా ఆ నిధులను, ప్రాజెక్టు పనులకు కేటాయించలేదు. నిర్వాసితులకు పరిహారము చెల్లించకుండా ఎక్కడికి మళ్ళించారో ఏం చేశారో కూడా తెలియకుండా చేశారని రామానాయుడు విమర్శించారు. మాట్లాడితే ఎస్సీలు, నా ఎస్టీలు అని మొసలి కన్నీరు కార్చే జగన్మోహన్‌రెడ్డి నిర్వాసితులు అత్యధికంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ సోదరులకు చేసిన అన్యాయం అంతా ఇంతా కాదన్నారు. ఈ విషయమై జగన్ రాష్ట్ర ప్రజానీకానికి, ముఖ్యంగా పోలవరం నిర్వాసితులకు సమాధానం చెప్పాలని మంత్రి నిలదీశారు. అప్పటివరకు పోలవరం ఊసెత్తేఅర్హత జగన్‌కి లేదని ఆయన అన్నారు. ఈ ఉగాది కానుకగా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం నిర్వాసితులకు మరో కానుక >>2

## నిషేధిత జాబితా నుంచి ఎపిఐఐసి భూముల తొలగింపు

### ప్రభుత్వం ఆదేశాలు

**విజయవాడ,మార్చి22.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి బూస్టింగ్ ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంది. పరిశ్రమల ఏర్పాటు కోసం ఏపీఐఐసీ ద్వారా భూముల కేటాయింపుల్లో అడ్డంకిగా మారిన కీలక అంశాన్ని ప్రభుత్వం తొలగించింది. 22ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న ఏపీఐఐసీ భూములను ఆ జాబితానుంచి తొలగింపునకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రజలకు పరిహారం చెల్లించిన అనంతరం ఏపీఐఐసీ చేతిలో ప్రభుత్వ భూములు, డీకెటీ భూములును నిషేధితజాబితా నుంచి తొలగించాలని ఉత్తర్వులు జారీచేసింది. ఎలాంటి అభ్యంతరాలు లేని 70వేల ఎకరాల ఏపీఐఐసీ భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించడానికి అనుమతించింది. రాష్ట్ర వ్యాప్తంగా పలుజిల్లాల్లో ఏపీఐఐసీ స్వాధీనంలో ఉన్నమొత్తం 51,603.46 ఎకరాల భూములమ్యుటేషన్‌కు ప్రభుత్వం అనుమతించింది.వీటిలో 32,723ఎకరాల ప్రభుత్వ భూములు, 12వేల 99ఎకరాల డీకెటీ భూములు,6,780ఎకరాల >>2



## ఇక ప్లాస్టిక్ రోడ్లు!

### కొత్త సాంకేతికతతో 24 రోడ్ల నిర్మాణానికి సిద్ధం

ప్లాస్టిక్, డానిష్ ఫైబర్ టెక్నాలజీతో నిర్మాణం

**విజయవాడ,మార్చి 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇక ప్లాస్టిక్ టెక్నాలజీతో రోడ్లు నిర్మించనున్నారు.ఇందుకు అనుగుణం ప్రభుత్వం కార్యకరణ చేపట్టనున్నది.సీఎం ఆదేశాల మేరకు అధికారులు రోడ్ల నిర్మాణ కార్యకలాపాల్లో సరికొత్త సాంకేతికతను వినియోగించనున్నారు.రాష్ట్రంలో ఆర్‌అండ్‌బీశాఖ చేపట్టే రోడ్ల పనుల్లో కొన్నింటిని ప్లాస్టిక్, డానిష్ ఫైబర్ టెక్నాలజీలతో చేపట్టేందుకు సిద్ధమైంది. ప్రతి సంవత్సరం అధ్వానంగా తయారైన రోడ్లను రెన్యువల్ చెయ్యడం, గుంతలుపడ్డ రోడ్లకు మరమ్మతులు చెయ్యడమే పనిగా పెట్టుకోకుండా అటువంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు కొత్త టెక్నాలజీలపై అవగాహన పెంచుకొని వాటిని వినియోగించుకోవాలని సిఎం చంద్రబాబు సంబంధిత అధికారులకు సూచించారు. ఈ టెక్నాలజీ ఆధారంగా 24 రోడ్ల నిర్మాణాలు చేపట్టనున్నారు. దీని ద్వారా అవి ఎక్కువ కాలం పాటు మరమ్మతులకు గురికాకపోవడం, వర్షాలకు దెబ్బతినకపోవడం వంటి ప్రత్యేకతలు కలిగి ఉంటాయి. 8 రోడ్లలో 42.51కి.మీ. మేర ప్లాస్టిక్ టెక్నాలజీ, 16 రోడ్లలో 122.34 కి.మీ.మేర డానిష్ ఫైబర్ టెక్నాలజీ వినియోగించనున్నారు. మొత్తం రూ.85.6కోట్లు వెచ్చించి 164.85 కిలోమీటర్ల మేర పనులకు సిద్ధమవుతున్నారు. సూరత్‌లో ఉన్న ఎకోఫిక్స్ రెడీమిక్స్ తయారీ ప్లాంట్‌ను,మన రాష్ట్రంలో అనకాపల్లి జిల్లా పరిధిలో ఏర్పాటు చేసేందుకు రుముక గ్లోబల్ కంపెనీ సిద్ధమైంది. దక్షిణాది రాష్ట్రాలు అన్నింటికీ ఇక్కడి నుంచే రెడీమిక్స్ బ్యాగ్‌లను సరఫరా చేయాలని భావిస్తోంది. విజయనగరం జిల్లాలో గజపతినగరం మెంటాడ >>2

## ఎమ్మెల్యేకు సైబర్ నేరగాళ్ల టోపీ

**విజయవాడ, మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలోని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజును సైబర్ నేరగాళ్లు తెలివిగా బుట్టలో వేసారు.ఆపై ఆయన బ్యాంకు అకౌంట్ నుంచి రూ.12 లక్షలు కాజేశారు. ఆర్టీఏ చలానా పేరుతో వచ్చిన లింక్‌ను ఎమ్మెల్యే క్లిక్ చేశారు. దీంతో బ్యాంకు ఖాతాలోని నగదు మాయమైంది. మోసపోయినట్లు గ్రహించిన ఎమ్మెల్యే బాలరాజు జీలుగుమిల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.


వార్త

ఓ మర్రిగింజ మహావృక్షమైనట్లే,
చిత్తశుద్ధితో చేసే
చిన్న సత్కార్యం మహా
ఫలితాలనిస్తుంది.

న- డ్రాయిడెన్

# సాగతీత.. ఇంకానా?

సామ్రాజ్య వాదం పేట్రేగిపోయినప్పుడు రెండు దేశాలు లేదా ఇరు దేశాల కూటముల మధ్య జరిగే ఏ యుద్ధమైనా వ్యూహ ప్రతివ్యూహాలతో ముందుకే వెళుతుంది. ప్రాచీన కాలం నాటి యుద్ధాలంటే మానవ వనరులు, కాల్బలముల మధ్యనే యుద్ధ కార్యాచరణ ఉండేది. చావో రేవో తేలిపోయేది. కానీ తాజా యుద్ధాలు అణు వ్యూహాల అనుమానాలతో లడాయించడం వల్ల జరుగుతున్నాయి. ఎవరి వద్ద ఎంత అణు సంపద ఉన్నా అసలు సిసలు సామ్రాజ్యకాంక్షతో తలపడుతున్న అమెరికాకు ఎందుకనో సయోధ్య పట్ల ఆసక్తి ఉన్నట్లు లేదు. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు అమెరికాను ఆలోచనల్లో ముంచెత్తుతున్నాయి. ఇక్కడ పరిస్థితి ఎలా ఉందంటే 'తమలపాకుతో నువ్వు ఒకటి అంటే తలుపు చెక్కతో నే రెండంటా' అనే రీతిలో యుద్ధ వ్యూహాలు తలపెట్టారు. ఇరాన్ వార్ కారణంగా ఖతార్ ఎల్ఎన్జి ఎగుమతులకు 5 ఏళ్ల పాటు దారి దొరికే పరిస్థితి లేదని తేలిపోయింది. హార్మూజ్ జలసంధిని కట్టడి చేయడంలో ఇరాన్ యుద్ధ చాణుక్యత మెచ్చుకోదగినది. దీని విషయంలో అగ్రరాజ్యం పప్పులో కాలేసింది. అణు యుద్ధమైనా సరేనన్నది ఇజ్రాయిల్ మనోగతం. అమెరికాకు అణు యుద్ధం పట్ల పెద్దగా ఆసక్తి లేదు. అందుకే ఇతర దేశాల వారు బతికి పోయారు. కాగా అమెరికా భూతల యుద్ధానికి సిద్ధమవుతున్నట్లు తాజా సమాచారం చెబుతోంది. భూతల యుద్ధమంటే ఇజ్రాయిల్ ససేమిరా అంటోంది. లక్ష్యం ఒకటే అయినా ఎవరి దూకుడు వారిది. యుద్ధం ముదిరి పాకాన పడిన ఈ తరుణంలో హార్మూజ్‌ను 48 గంటల్లోగా రిలీజ్ చేయాలని ట్రంప్ అల్టిమేటం జారీ చేశారు. అందుకు తగినట్లుగానే శత్రువులకు ఆ దారి రహదారి కాబోదని ఇరాన్ కాస్తంత కరకుగానే చెప్పింది. తాజాగా ఇరాన్‌కు చెందిన విద్యుత్ ప్లాంట్ లు పేల్చేస్తాం, కాస్కో! అని ట్రంప్ ఇరాన్ కి వార్నింగ్ ఇవ్వగానే, సౌదీ అరేబియాలోని డీసాలినేషన్ ప్లాంట్లను లేకుండా చేస్తామని ఇరాన్ కూడా ప్రతి సవాల్ విసిరింది. అంటే ఇరాన్, అమెరికా ఇజ్రాయిల్‌ల యుద్ధం మానవ రహిత కార్యాచరణగా సాగుతోంది. కేవలం ఆయా దేశాల మౌలిక వనరుల విచ్ఛిత్తి పైనే దాడిగా చెప్పుకోవాలి. 23 రోజులుగా జరుగుతున్న యుద్ధాన్ని విశ్లేషిస్తున్న వారెవరైనా ఈ యుద్ధం ఆగేందుకు దారి లేదని, ఆపేందుకు ఎవరూ ముందుకు రావడంలేదని వారి వైఖరులే స్పష్టపరుస్తున్నాయి. యుద్ధంపై ఊహాగానాలు, చర్చోపచర్చలు కేవలం యుద్ధభూమి మీద ఉన్న దేశాల్లోనే కాదు. ప్రపంచ చిత్రపటంలోని అన్ని దేశాల్లోనూ సాగుతున్నాయి. తమకు నాలుగు వేల కిలోమీటర్ల దూరంలోని డిగో గార్షియా మీద ఇరాన్ చేసిన దాడిని తక్కువగా అంచనా వేయటం తగదని అమెరికా పూర్వ అధ్యక్షుడు బిల్ క్లింటన్ ప్రస్తుత అధ్యక్షుడు ట్రంప్‌కు హితవు పలుకుతున్నాడంటే ఇక పైనైనా ఆచితూచి నిర్ణయం తీసుకోవాల్సిన ఆవశ్యకతను చెప్పడమే! అత్యంత అధునాతన ఎఫ్ 35 యుద్ధ విమానంపై ఇరాన్ దాడి చేసిందన్న వార్త ప్రపంచ దేశాలను ఉలికిపాటుకు గురిచేసింది. యుద్ధ తంత్ర నిపుణులు ఇరాన్ బలిమి లెక్కింపులో అమెరికా వ్యూహాన్ని తప్పుపట్టారు. తాజా వ్యూహంలో హార్మూజ్ జలసంధి ఇరాన్ పట్టు సడలించేందుకు ట్రంపు నానా యాతన పడుతున్నారు. అది సాధ్యం కావడం లేదు. ఇరాన్ తో సత్సంబంధాలు నెరపుతున్న భారత్ వంటి దేశాల నౌకలకే 'సేఫ్ ప్యాసేజ్' లభించింది. అయినా ప్రపంచవ్యాప్తంగా ఉన్న చమురు సంక్షోభంలో భారత్ కూడా చిక్కుకోక తప్పలేదు. కొన్ని నౌకలు భారతీయ పోర్టులకు చేరినా దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల కొరత బ్లాక్ మార్కెట్, రవాణా వాహనాలు చార్జీలు పెంపు వంటి అంశాల నుంచి ఎప్పటికి సాధారణ స్థాయికి చేరుకుంటుందో చెప్పలేం. హార్మూజ్ జలసంధి ఇరాన్ పట్టు నుంచి తప్పించడానికి వెళ్తున్న యుద్ధ విమానాలకు శ్రీలంక అనుమతి నీయకపోవడంతో అమెరికా ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. హార్మూజ్ పై సైనిక చర్యకు ముందుకు రాని నాటో కూటమి దేశాలతో, తమ భద్రతను తామే ఏర్పాటు చేసుకోవాలని ట్రంప్ చేతులెత్తేశారు. ఆయన నిర్ణయాలకు ఏ మేరకు మిత్ర దేశాల వత్తాసు లభిస్తుందో తెలుస్తోంది. తాజాగా ఇరాన్ అమెరికా ఉద్రిక్తతలు హిందూ మహా సముద్రానికి విస్తరించాయి. అమెరికా వ్యూహాత్మక సైనిక స్థావరం డిగో గార్షియాను ఇరాన్ లక్ష్యం చేసుకోవడంతో అమెరికాలో కలవరం బయలుదేరింది. ఇరాన్ వద్ద ఇలాంటి శక్తివంతమైన బాంబులున్నట్లు అంచనా వేయడంలో అమెరికా దాదాపు విఫలమైనట్లే. ఇప్పుడు అమెరికా ఆత్మ రక్షణలో పడిపోయింది. అయినా ట్రంప్ తన అహంకారాన్ని వీడరు. తాజాగా ట్రంప్ దొర వారి నుండి వెలువడిన వాక్య రత్నాకరాల్లో ఖేఖియుద్ధం ముగించడంపై ఆలోచిస్తున్నట్లు ఖేఖి స్వయంగా వెల్లడించారు. మరో విషయం ఇక్కడ చెప్పుకోవాలి. యురేనియం శుద్ధి చేసే సామర్థ్యం ఇరాన్‌కు లేదని, అలాగే బాలిస్టిక్ క్షిపణులు తయారు చేసే సామర్థ్యం కూడా లేకుండా చేసి తాము విజయం సాధించినట్లేనని ఈ మధ్యనే ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహు ఒక సందర్భంలో సంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్‌ను అణ్వస్త్ర తయారీ వరకు వెళ్లకుండా చేయడమే తమ అంతిమ లక్ష్య మని అమెరికా ఇజ్రాయిల్ ప్రకటించుకున్నాయి. అదే నిజమైతే ఇప్పుడు వాళ్ళు ఆ దిశగా విజయం సాధించినట్లే. ఇజ్రాయిల్ లక్ష్యం అదే అయినప్పుడు మరికొంత కాలం యుద్ధాన్ని సాగతీయడం ఉభయులకూ, ఈ ప్రపంచానికీ మంచిది కాదు. ఒక విధంగా ఇజ్రాయిల్ ఆకాంక్షలు నెరవేరినట్లే!



మిక్కిలి ధనంకానీ, గొప్ప విద్య కానీ, గొప్ప అధికారం కానీ పొందినప్పటికీ గర్వం లేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.

ప్లినీ



అంతరాయాలు కలుగుతున్న కొద్దీ సంకల్పాన్ని దృఢతరం చేసుకుంటూ పోవాలి.

శ్రీ రమణ మహర్షి

## ప్రజావాక్కు

### నష్టం విశ్వవ్యాప్తం

పశ్చిమాసియాలో యుద్ధం తీవ్రమైన మలుపు తీసుకుంది. పరిమిత లక్ష్యాల స్థానే వైరిపక్షం ఆర్థిక మూలాల్ని ధ్వంసం చేయడమే లక్ష్యమైంది. అది ప్రపంచ వ్యాప్తంగా ఇంధన భద్రతను, ఆర్థికాన్ని, ప్రగతిని దారుణంగా దెబ్బ తీసే స్థితికి చేరుకుంది. ఇంతవరకూ ఒకస్థాయిలో సహజ వాయువులు, పెట్రోఉత్పత్తులసరఫరా దెబ్బతీసేలా దాడులు జరిగాయి. నష్టంపెద్దగా కనబడలేదు. కానీ నిన్న ఇజ్రాయెల్, అమెరికాలు ఇరాన్‌లో పెద్ద సహజ వాయు క్షేత్రం దక్షిణ పార్స్‌పై బాంబులు కురిపించాయి. ఉత్పత్తినికూడా దెబ్బతీసేలా.ప్రతిగా ఇరాన్‌ఖతార్‌లో పెద్ద సహజవాయు క్షేత్రంల ఫాన్‌పై దాడిచేసింది. ఇప్పుడు సరఫరాలో అవాం తరాలు మాత్రమే కాకుండా అసలు ఇంధనమే ఉత్పత్తి కాకుండా బాగా తగ్గి పోతుంది. ఫలితంగా అన్నిదేశాలకీ కొందామన్నా ఇంధనం దొరకదు.

- డా.డి.వి.జి. శంకరరావు,పార్వతీపురం

### కేసులను వెంటనే పరిష్కరించాలి

వినియోగదారుల ఫోరంలో రోజురోజుకి ఇంత జాప్యం జరుగుతున్నా పట్టించుకునేవారు లేరు. ఈ కోర్టు కేసులో ఫోరంలోకేసు వేసినచో90రోజుల్లో పరిష్కారం లభించేది. కానీఇప్పుడు మూడు నాలుగుసంవత్సరాలు గడిచిన కానీ కేసు పరిష్కారం జరగటంలేదు కానీ కేసుబాధితులు మా త్రం కోర్టు చుట్టూ ప్రదక్షిణ చేయాల్సిన పరిస్థితి నెల కొన్నాయి. అన్ని కేసుల వైపు కాకుండా వినియోగదారు ఫోరంలో తక్షణమే ఆధారాలతో యుక్తంగా ఉంటే వెంటనే పరిష్కారం తీర్పువెలబడును. కానీ నేటివరకు కూడా పరి ష్కారదిశలు కనుక్కోలేకపోతున్నారు. సిబ్బంది కూడా అం తంత మాత్రమే ఉన్నారు.

- సింగు.లక్ష్మీనారాయణ, చింతకుంట కరీంనగర్

### కాలుష్య నియంత్రణ

ప్రస్తుత పరిస్థితుల్లో గాలిలోకి ప్రవేశించి వాతావరణాన్ని కలుషితం చేసేపొగలు చాలా ప్రమాదం. ఇది శ్వాసకోశ ఇబ్బందితో ప్రమాదంవస్తుంది. కేవలంవ్యర్థాలను కాల్చడం వల్ల వచ్చే పొగ ద్వారా కూడా వాతావరణంవిపరీతంగా కలుషితమవుతుంది. ముఖ్యంగా వీధిచివర ఇటువంటి మంటలు ఎన్నో కని పిస్తుంటాయి. ఇంట్లో ఉన్నవ్యర్థాలను కూడా కాల్చుతుంటారు.

- బి. మేఘనాదం, విశాఖపట్నం

### ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలమే!

నిరంతరం కొనసాగుతున్న పశ్చిమాసియా ఘర్షణ కేవలం ఆ ప్రాంత సరిహద్దులకే పరిమితంకాకుండా,ప్రపంచ ఆర్థిక వ్యవస్థ గుండెకాయను తాకుతున్నాయి. ఫిబ్రవరి 28న మొదలైన ఈ ఘర్షణలు నేడు ప్రతి దేశపు వంటింటి బడ్జెట్‌ను, పారిశ్రామిక రంగాన్ని అతలాకుతలంచేస్తున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్మూజ్ జలసంధిలో నెలకొన్నఅనిశ్చితి, ప్రపంచదేశాల ఇంధన భద్రతను ప్రశ్నార్థకం చేస్తోంది. ప్రపంచ ముడి చమురు రవాణాలో సింహభాగం సాగే హార్మూజ్ మార్గం నేడు యుద్ధ నీడలో చిక్కుకుంది. ఒక ప్పుడు రోజుకువందకు పైగా నౌకలతో కళకళలాడే ఈ జలసంధిలో, ప్రస్తుతం ఆ సంఖ్య ఒక అంకెకు పడిపోవడం సరఫరా గొలుసు ఎంతలా దెబ్బ తిన్నదో అద్దం పడుతోంది.

- సిద్ధగౌని సుదర్శన్, హైదరాబాద్

### కృత్రిమమేధ అనివార్యం

ప్రపంచ సాంకేతిక రంగం వేగంగా మారుతున్న ఈ కాలంలో కృత్రిమ మేధస్సు వినియోగం అనివార్యంగా మారింది. భారత దేశం ప్రపంచస్థాయిలో పోటీ సామర్థ్యాన్ని నిలబెట్టుకోవాలంటే కృత్రిమ మేధస్సు ఆధారిత పరిష్కారాలను విస్తృత స్థాయిలో స్వీకరించడం అవసరం. అలాగే ఈ కొత్త సాంకేతికతకు అను గుణంగా మానవ వనరులను నైపుణ్యాలతో తీర్చిదిద్దడం కూడా అత్యంత ముఖ్యమైన అంశం. కొంత మంది భావిస్తున్నట్లుగా కృత్రిమ మేధస్సు సాఫ్ట్‌వేర్ సేవల రంగానికి ముప్పు కాదు. వాస్తవానికి అది ఉత్పాదకతను పెంచే శక్తివంతమైన సాధనంగా నిలుస్తోంది. క్లిష్టమైన సమస్యలను వేగంగాపరిష్కరించడం, కొత్త ఆవిష్కరణలకు దారితీయడం, పనితీరును మెరుగుపరచడం వంటిఅనేక ప్రయోజనాలను ఇదిఅందిస్తోంది. - సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### రాజకీయ పంచాంగాలు

ప్రతి ఏడాది పంచాంగ శ్రవణాలు రాజకీయ నాయకులకు, పాలకులకు అనుకూలంగా ఉంటాయా..లేదా అనుకూలంగా మలుచుకుంటారో అర్థంకానీపంచాంగం. ఎవరైనా జ్యోతిష్యుడు గ్రహాలఅనుకూలతను బట్టి చెప్పాలి గాని ఇక్కడ పార్టీలను బట్టి వారికిఅనుకూలంగా పంచాంగ శ్రవణాన్ని మార్చేస్తారు. ప్రజలు ఎవరి శ్రవణ పంచాంగాన్ని నమ్మాలి. ఏడాదికిఒకటే పంచాంగం ఒకేవిధంగా ఉంటుంది కదా. కాసులకోసం కక్కుర్తి పడే జ్యోతిష్యులు ఇటుఅటుగా అటు ఇటుగా మార్చేయడానికి వెనకాడరు.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

# యుద్ధాల మధ్య 'పెద్ద మనిషి' పాత్రలో భారత్!

**ఎంతనష్టం జరిగినా ఇరాన్ ఇప్పటి వరకు సాహసోపేతంగా బలమైన అమెరికా, ఇజ్రాయెల్‌ను ఎదుర్కోగలిగింది. క్రమేపీ రష్యా, చైనా లాంటి దేశాలు ఇరాన్‌ను ఆదుకున్నా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. నాటో దేశాలు అమెరికాతో జట్టుకట్టడానికి సిద్ధంగా లేని పరిస్థితి. భీకరంగా యుద్ధం జరుగుతున్నా ఇండియా, ఆయిల్ సమస్యను పరిమితమైన అభ్యంతరాలతో పరిష్కరించుకొనే స్థాయికి చేరుకుంది. ధరలు పెరగటం అనేది యుద్ధ సమయంలో అన్ని దేశాలూ ఎదుర్కోవాల్సిందే. అయితే యుద్ధ పరంగా ఎటువైపు మొగ్గాలా అన్న మీమాంస మనదేశానికి ఎదురుకావటం లేదు. బలమైన దేశంగా గుర్తింపబడుతూనే అవసరమొస్తే పెద్ద మనిషి తరహాలో పరిష్కరించే విధంగా విదేశాంగ నీతి క్రమేపీ బలపడుతున్నది. చాలా దేశాలు ఊపిరాడని పరిస్థితిలో ఉంటే అదృష్టవశాత్తు ఇండియా ప్రస్తుతానికి తేలిగ్గానే గాలి పీల్చుకోగల్గుతున్నది.**



రావులపాటి సీతారాంరావు

ఆఫ్ఘనిస్థాన్‌ను పాలిస్తున్న తాలిబన్లను వశపర్చుకోవాలని ప్రయత్నించిన పాకిస్థాన్ మిలటరీ నిర్దాక్షిణ్యంగా కాబూల్‌లోని డ్రగ్ రిహాబిలిటేషన్ హాస్పిటల్ మీద బాంబుల దాడి చేసి దాదాపు నాలుగు వందల మందిని పొట్టన పెట్టుకుందన్న వార్తలతో ప్రపంచమంతా కుదేలయింది. ఈ సంఘటన వల్ల ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత చెడిపోవడమే కాకుండా మరిన్ని సంఘర్షణలకు దారితీసింది. భారతదేశ విదేశాంగ శాఖ పాకిస్థాన్ దాడిని అనాగరిక చర్యగా ఆఫ్ఘన్ దేశ సార్వభౌమాధికారం మీద దాడిగా అభివర్ణిస్తూ ఖండించింది. పాకిస్థాన్ కేవలం మిలటరీ ఇన్‌స్టాలేషన్స్ మీదనే దాడి చేసామని చెప్పటం ఎవరూ నమ్మటం లేదు. పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ సంఘర్షణలు ఒక సంవత్సరం క్రిందనే మొదలయ్యాయి. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో పాకిస్థాన్ ఎయిర్‌ఫోర్స్ కాబూల్‌లోని తాలిబన్ స్థావరాలు, కాందహార్, పాక్టియాలను ఆపరేషన్ గజిబ్-లి-హాక్ (ధర్మంతో కూడిన ఆగ్రహం) అన్న పేరుతో దాడి చేశాయి. తర్వాత టెహరీక్ ఇటాలిబక్ (టి.టి.పి) బజార్‌లోదాడి చేసి, ఇస్లామాబాదు మాస్క్‌లో సూసైడ్ బాంబింగ్‌తో 32 మందితోపాటు ఒక చిన్నపిల్ల ప్రాణాలను ప్రతీకార చర్యగా తీసుకున్నాయి. ఈ మధ్యకాలంలో పాకిస్థాన్‌కు ఆగ్రహం కలిగించే మరో అంశం చోటు చేసుకుంది. అది ఇండియా, ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వాలు దగ్గరయి సన్నిహితంగామెలగటం! ఢిల్లీలో తాలిబన్ మినిస్టర్లకు ఆతిథ్యం ఇవ్వటంతో పాకిస్థాన్ మరింత కుతకుతలాడింది. తాలిబన్లు, ఆఫ్ఘనిస్థాన్‌ను 'ఇండియన్ కాలనీ'గా మార్చేసారని ఉండబట్టలేక ఎక్కసెక్కాలు కూడా ఆడింది. కాబూల్‌లో నిజానికి అధికారంలోకి తాలిబన్లు రావటానికి చేయూతనిచ్చింది పాకిస్థానే! ప్రస్తుతం 2021 నుంచి ఆఫ్ఘాన్ మీద కారాలు మిరియాలు నూరటానికి కారణం ఇండియాకు ప్రస్తుత ప్రభుత్వం దగ్గర కావటం వల్లనే! అయితే ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంలో అమెరికా ట్రంప్‌తో పాకిస్థాన్ ఆర్మీచీఫ్‌ను దగ్గర చేసి, లాభం పొందాలనే ఆశతో పాకిస్థాన్ ప్రభుత్వం ఎదురు చూసింది. అమెరికా దేశం అప్పట్లో తాలిబన్ల దురాగతాలను ఎదుర్కోవడానికి పాకిస్థాన్‌కు సహాయపడతానని ప్రకటించిందికూడా! తాలిబన్లు దాడి చేస్తుంటే పాకిస్థాన్‌కు కాపాడుకొనే హక్కు ఉంది అని కూడా అమెరికా ప్రభుత్వ వైఖరిని ప్రపంచానికి తెలియచేసింది. పాకిస్థాన్ ఆర్మీ ఆఫ్ఘనిస్థాన్‌లోని టార్గెట్‌లను నిర్దాక్షిణ్యంగా దునుమాడొచ్చు అని ఈ సందర్భంగా చెప్పటం గమనార్హం. ఇండియా,పాకిస్థాన్ సంబంధాలు అంతంత మాత్రంగానే చాలా సంవత్సరాల నుంచి ఉంటున్నాయి. పాకిస్థాన్ ప్రభుత్వం ఇమ్రాన్‌ఖాన్‌ను జైలులో ఉంచటంతో ఇండియాతో దూరం మరింతగా పెరిగింది. ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్లు ఆఫ్ఘన్ ప్రభుత్వాన్ని చేపట్టిన తర్వాత పాకిస్థాన్ ఎత్తుగడలు క్రమక్రమంగా తెలుసుకోసాగారు. భారత్‌పై తమ భుజాల ఆసరాతో పాకిస్థాన్ ఇండియా మీద దాడులు చేసిందన్న సంగతీ అర్థమయింది. ఇప్పుడు భారత్‌కు అవకాశం వచ్చింది. అంటే దాడులు చేసి పాకిస్థాన్‌ను ఏదో చేయాలనే ఉద్దేశ్యం ప్రధాని మోడీకి కానీ, ప్రభుత్వానికి కానీ లేనేలేదు. కాశ్మీర్ ప్రాంతంలో ఈ మధ్య పాకిస్థాన్ టెర్రరిస్టులను ఉపయోగించి అనేక దాడులకు తలపడింది. పుల్వామా దాడిని ప్రత్యేకంగా గుర్తుకు తెచ్చుకోవాలి. పాకిస్థాన్ నుంచి టెర్రరిస్టులు టన్నెల్స్ ద్వారా చేరుకొని



రకరకాల దాడులు సాగించారని మన ఆర్మీ ఇంటలిజెన్స్ కనుగొన్నది. ఇజ్రాయెల్ దాడులో హమాస్ వాడిన విధంగా రహస్యంగా ఎక్కువగా జమ్మూ ప్రాంతంలో పాకిస్థాన్‌నుంచి సొరంగ దారిని ఏర్పరుచుకోవటం జరిగింది. ఆ ప్రాంతాలన్నీ శోధించి 22 టన్నెళ్ల ద్వారా సబార్డర్ టెర్రరిజం ఏర్పరిచిన రహస్య మార్గాలను కనుగొన్నారు. క్రాస్ టెర్రరిజం ఆ విధంగా ఎక్కువగా దాడులకు, సరిహద్దులలో కాశ్మీర్‌లో పాక్‌కు ఉపయోగపడింది. పహల్గాం సంఘటనకు దోహదంచేసిన విధానం ఇదేనని చాలా మంది నమ్ముతున్నారు. పహల్గాం తర్వాత ఆపరేషన్ సిందూర్‌తో భారత్ సత్తా ఏమిటో పాకిస్థాన్‌కే కాదు ప్రపంచం మొత్తం తెలిసి వచ్చింది. ఈ ఆపరేషన్ తర్వాత పాకిస్థాన్ దూకుడు తగ్గింది. సరిహద్దులలోని ఆఫ్ఘాన్‌లో తాలిబన్ ప్రభుత్వం అంతర్గతంగా బెలుచిస్థాన్‌లో తిరుగుబాటు, చైనా ఇదివరకటి మాదిరి పూర్తిస్నేహాన్ని బహిర్గత పర్చకుండా 'లిప్ సింపతీ'కి మాత్రమే పరిమితమవటం ఇవ్వన్నీ పాక్‌కు ముకుతాడు వేసినట్లు అయ్యాయి. అయితే ఇజ్రాయెల్- ఇరాన్ యుద్ధంలో సందు చూసుకొని దూరాలని పాక్ ప్రయత్నిస్తున్నది. అమెరికా నమ్మకం అకస్మాత్తుగా నిజంగానే సడలటమో ఎత్తుగడలో ఒక భాగంగా అలాంటి పాచిక పాకిస్థాన్‌పై ప్రయోగిస్తున్నదో ఇంకా తేలాల్సి ఉంది. అమెరికా అధికార పూర్వకంగా పాకిస్థాన్ అణుబలం అమెరికాకు ముప్పు తెచ్చిపెట్టే అవకాశం ఉందని ప్రకటించడం, పాకిస్థాన్ విదేశాంగ విధానంలో లోపాలతోపాటు, ఇస్లామిక్ దేశాల కూడా నమ్మే పరిస్థితి లేనట్లు బహిర్గతమవటం వల్ల సడెన్‌గా పాకిస్థాన్ గాలి తీసిన బెలున్‌లా బలహీనపడింది. ఒక విధంగా ఇండియాకు ఇది కలిసి వచ్చే అంశం. ప్రస్తుత యుద్ధ వాతావరణంలో పాకిస్థాన్‌ను ఏవిధంగా నియంత్రించాలో భారత్‌కు స్పష్టపడుతున్నది. పాకిస్థాన్ మిలటరీ బలాలకు రెండువైపులా సెగ తగలక తప్పదు. యుద్ధం రెండు ఫ్రంట్స్‌లో చేయాలంటే అంత తేలికకాదు. ఒకవైపు ఆఫ్ఘనిస్థాన్ మరోవైపు ఇండియా సరిహద్దులలో శక్తివంతమైన దేశాలుగా పాకిస్థాన్ ఆలోచనలలో శత్రువులుగా ఉన్నప్పుడు పాకిస్థాన్ యుద్ధపటిమకు నియంత్రణ అనుకోకుండానే ఏర్పడినట్లయింది. దేశం రాజకీయ నాయకులలో ఉన్నట్లు కనపడుతున్నది కానీ మిలటరీ మునీర్ చేతిలోకి మారిందని అన్ని దేశాలు నమ్ముతున్నాయి. ట్రంప్ ఒకవిధంగా ఈ పరిణామానికి కారణం అయి ఉండొచ్చు. ఫీల్డ్ మార్షల్ అసిఫ్ మునీర్ 2026 మొదట్లో అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ చేతి విందుకు ఆహ్వానించబడి, పాకిస్థాన్‌లోని సిలియన్ ప్రభుత్వాన్ని పక్కన పెట్టిన ఆలోచనను కలిగించారు. అయితే ఫీల్డ్ మార్షల్ మునీర్ తాలిబన్ ప్రభుత్వం సైనిక ఎత్తుగడలను తేలిగ్గా తీసుకొని సరైన రీతిలో వారితో ఆర్మీపరంగా తలపడకపోవడం వల్ల పాకిస్థాన్ ఒక్కసారిగా మరింత బలహీనపడింది. పులిమీద పుట్రలా ఇజ్రాయెల్,ఇరాన్ యుద్ధంతో అమెరికా నిర్ణయాలు తలకిందులయ్యాయి. ఇరాన్ బలమైన నాయకులను కోల్పోయినా అప్రతిహతంగా యుద్ధం సాగిస్తూనే ఉంది. 2035 వరకు యుద్ధం చేస్తామని ఇరాన్ ప్రకటించడం నమ్మేట్లుగా లేదు. కానీ ఆయుధ సంపత్తిని నాయకత్వాన్ని ఇరాన్‌ను పాలించిన అధినేత ఖొమెనీ ఇజ్రాయెల్ ఎత్తుగడలను పసిగట్టినట్లుగా పెద్ద నాయకులు పోయినా కింది నుంచి వికేంద్రీకరణ చేసినట్లు యుద్ధ నిపుణులు చెబుతున్నారు. దానితో ఎంతనష్టం జరిగినా ఇరాన్ ఇప్పటి వరకు సాహసోపేతంగా బలమైన అమెరికా, ఇజ్రాయెల్‌ను ఎదుర్కోకలిగింది. క్రమేపీ రష్యా,చైనాలాంటి దేశాలు ఇరాన్‌ను ఆదుకున్నా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. నాటో దేశాలు అమెరికాతో జట్టుకట్టడానికి సిద్ధంగా లేని పరిస్థితి. భీకరంగా యుద్ధం జరుగుతున్నా ఇండియా, ఆయిల్ సమస్యను పరిమితమైన అభ్యంతరాలతో పరిష్కరించుకొనే స్థాయికి చేరుకుంది. ధరలు పెరగటం అనేది యుద్ధ సమయంలో అన్ని దేశాలూ ఎదుర్కోవాల్సిందే. అయితే యుద్ధ పరంగా ఎటువైపు మొగ్గాలా అన్న మీమాంస మనదేశానికి ఎదురుకావటం లేదు. బలమైన దేశంగా గుర్తింపబడుతూనే అవసరమొస్తే పెద్ద మనిషి తరహాలో పరిష్కరించే విధంగా విదేశాంగ నీతి క్రమేపీ బలపడుతున్నది. చాలా దేశాలు ఊపిరాడని పరిస్థితిలో ఉంటే అదృష్టవశాత్తు ఇండియా ప్రస్తుతానికి తేలిగ్గానే గాలిపీల్చుకోగల్గుతున్నది. ●

# యువత భవితను మింగేస్తున్న డ్రగ్స్

తిప్పర్తి శ్రీనివాస్

తెలుగు రాష్ట్రాల్లో మాదకద్రవ్యాల సమస్య మరోసారి తీవ్ర చర్చకు దారి తీస్తోంది. ఇటీవల వెలుగులోకి వస్తున్న డ్రగ్స్ కేసులు, డ్రగ్స్ పార్టీల్లో పట్టుబడుతున్న ప్రముఖులు, యువతలో పెరుగుతున్న మత్తు అలవాట్లు సమాజాన్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఒకప్పుడు పెద్ద నగరాలకే పరిమితమైందని భావించిన డ్రగ్స్ సమస్య ఇ ప్పుడు చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల వరకూ విస్త రించడం మరింత ప్రమాదకర పరిణామంగా మారింది. పోలీసులు తరచూ డ్రగ్స్ ముఠాలను పట్టుకుంటూ, కోట్ల రూపాయల విలువైన మా దకద్రవ్యాలను స్వాధీనం చేసుకుంటున్నప్పటికీ ఈ వ్యాపా రం పూర్తిగా ఆగడం లేదు. పెద్దఎత్తున దాడులు జరుగుతున్నాయి, నిందితులు అరెస్టవుతున్నారు. అయినప్పటికీ కొద్ది రోజులు గడవక ముందే మరో చోట అదే తరహా ఘటన వెలుగులోకి రావడం సమస్య ఎంత లోతుగా విస్తరించిందో తెలియజేస్తోంది. అంటే డ్రగ్స్ సమ స్యను మూలాలతో సహా నిర్మూలించడంలో ఇంకా అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి. ఇటీవల వెలుగులోకి వచ్చిన మొయినాబాద్ డ్రగ్స్ కేసు ఈ సమస్య తీవ్రతను మరింత స్పష్టంగా బయటపెట్టింది. డ్రగ్స్ పార్టీ నిర్వహిస్తూ పలువురు ప్రముఖులు, వ్యాపారవేత్తలు పట్టుబడటం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసింది. సమాజానికి ఆదర్శంగా ఉండా ల్సిన వ్యక్తులే ఇలాంటి ఘటనల్లో కనిపించడం మరింత ఆందోళనకర విషయం. ఇలాంటి సంఘటనలు యువతకు తప్పుసంకేతాలు పంపే ప్రమాదం కూడా ఉంది. యువత డ్రగ్స్ బారిన పడటానికి అనేక కారణాలున్నాయి. ఫ్యాషన్‌గా భావించడం, స్నేహితుల ప్రభావం, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలనే ప్రయత్నం, సోషల్ మీడియా ప్రభావం వంటి అంశాలు యువతను ఈ ప్రమాదకర అల వాట్ల వైపు నడిపిస్తున్నాయి. కొందరికి ఇది ఒక ట్రెండ్‌లా అనిపించవచ్చు. కానీ క్షణికమైన మత్తు వెనుక ఆరోగ్య నాశనం, కుటుంబాల బాధలు, భవిష్యత్తు పతనం దాగి ఉన్నా యన్న విషయాన్ని చాలామంది గుర్తించడంలేదు. డ్రగ్స్ వినియోగం వ్యక్తి ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, అతని జీవి తాన్ని పూర్తిగా దెబ్బతీస్తుంది. చదువు, ఉద్యోగం, కుటుంబ సంబంధాలు అన్నింటిపైనా దీని ప్రతికూల ప్రభావం ఉంటుంది. ఎంతో ప్రతిభ కలిగిన యువకులు, యువతులు మత్తుకు బానిసై తమ బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు. ఇది కేవలం ఒక వ్యక్తి సమస్య మాత్రమే కాదు, దేశ భవిష్యత్తుకు కూడా పెద్ద ముప్పుగా మారుతోంది. ఇంకా ఆందోళనకర విషయం ఏమిటంటే, మాదకద్రవ్యాల వ్యాపారం గ్రామీణ ప్రాంతాల వరకూ విస్తరించడం. చిన్న పట్టణాలు, గ్రామాల్లో కూడా డ్రగ్స్ అందుబాటులోకి రావడం సమాజానికి ప్రమాదకర పరిణామం. ప్రభుత్వాలు డ్రగ్స్ కట్టడికి ప్రత్యేక టాస్క్ ఫోర్సులను ఏర్పాటు చేయడం, అంతర్జాతీయ నెట్‌వర్క్‌లను ఛేదించడం, పెద్దఎత్తున దాడులు నిర్వహించడం వంటి చర్యలు చేపడుతున్నాయి. అయినప్పటికీ మాదక ద్రవ్యాల వ్యాపారం పూర్తిగా నియంత్రణలోకి రావడంలేదు. దీనికి ప్రధాన కారణం డ్రగ్స్ వ్యాపారం అంతర్జాతీయ స్థాయిలో విస్తరించిన భారీ నెట్‌వర్క్ కావడం. కేవలం పోలీసు చర్య లతోనే దీనిని పూర్తిగా అరికట్టడం సాధ్యం కాదు. ముఖ్యంగా తల్లిదండ్రుల పాత్ర చాలా కీలకం. పిల్లలు ఎవరితో స్నేహం చేస్తున్నారు, వారి ప్రవర్తనలో మార్పులు ఉన్నా యా, అనవసర ఖర్చులు పెరిగాయా వంటి అంశాలను తల్లిదండ్రులు గమనించాలి. పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడటం, వారి సమస్యలను అర్థం చేసుకోవడం ఎంతో అవసరం. విద్యార్థులకు డ్రగ్స్ ప్రమాదాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలి. యువతకు క్రీడలు, సృజనాత్మక కార్యకలాపాలు, సామాజిక సేవ వంటి ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలను అందించడం ద్వారా మత్తు అలవాట్ల నుంచి దూరంగా ఉంచవచ్చు. మొత్తానికి డ్రగ్స్ సమస్యను కేవలం చట్టపర మైన అంశంగా మాత్రమే చూడకూడదు. ఇది సామాజిక, మానసిక, ఆర్థిక అంశాలతో ముడిపడిన సంక్లిష్ట సమస్య. ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు - అందరూ కలిసి పనిచేసినప్పుడే ఈ డ్రగ్స్ దెయ్యాన్ని సమాజం నుంచి తరిమికొట్టడం సాధ్యం. ●

# వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు ఆసరా ఎవరు?

దాడిశెట్టి శ్యామ్ కుమార్

తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిచ్చి ఎంతో బాధ్యతాయుతంగా పెంచడానికి ప్రయత్నిస్తారు. తప్పటడుగులు వేస్తూ ఉన్నా సవరించే ప్రయత్నం చేస్తూ పిల్లల మానసిక శారీరక ఎదుగుదలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూనే చాలా వరకు తల్లిదండ్రులు పిల్లలను సంరక్షిస్తూ కాలం గడిపేస్తుంటారు. అంతేకాకుండా తమ పిల్లలు వడివడిగా ఎదగాలని గొప్పవారు కావాలని పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని తన కుటుంబ గౌరవ ప్రతిష్ఠను పెంపొందించాలని బాల్య దశ నుండి ఆశల పల్లకిలో ఆర్భాటం లేని జీవితాలతో తల్లిదండ్రులు పిల్లల అభ్యున్నతికి చదువులకు భవిష్యత్తుకు ఎంతో ప్రాధాన్యత ఇస్తూంటారు. అయితే పిల్లలు ప్రయోజకులై సమాజంలో ఉన్నతమైన స్థితిని పొందిన తర్వాత కొందరు బాల్యంలో తన తల్లిదండ్రులు తమకు చేసిన సేవలను మరిచిపోయి కాలంతోపాటు వయసు మళ్లిన తల్లిదండ్రుల పట్ల ఎంతోకొంత అసహనం ప్రదర్శిస్తున్నతీరు చూస్తే ఇందుకేనాపిల్లల భవిష్యత్తు కొరకు తమ సమయం వృధాగా పోయిందా అనే రీతిలో నిస్సహాయ స్థితిలో తల్లిదండ్రుల వేదనలు అరణ్య రోదనగానే మిగిలిపోతున్నాయా అని అనిపిస్తుంది. అధునాతన జీవన నాగరికత విధానాల్లో మానవ సంబంధాల మధ్య అనుకోని రీతిలో మానవతా విలువలు ఆత్మీయత అనురాగాలు తగినంతగా లేకపోవడం పిల్లలు తమ తల్లితండ్రులపై చూపిస్తున్న విభిన్న ధోరణులు చివరకు పిల్లలఆత్మీయత అనురాగాలకు నోచుకోని కొందరు తల్లిదండ్రులు ఒంటరి పరిస్థితుల్లో కాలంతోపాటు జీవిస్తున్న తీరు శోచనీయం. వయస్సు పెరుగుతున్న తల్లిదండ్రులకు దగ్గరుండి సేవలు అందించవలసిన పిల్లలు ప్రయోజకులైన తర్వాత కూడా కొందరు తల్లితండ్రులు భారం అయినట్టు వృద్ధాశ్రమంలో చేర్పిస్తున్నారు. మధ్యతరగతి కుటుంబాలలో కూడా తరచుగా ఇలాంటి పరిస్థితి గోచరిస్తుండడం గమనార్హం. అయితే వయసు పైబడిన తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత ప్రయోజకులైన యుక్త వయసు కలిగిన పిల్లలకే తప్పనిసరి చేయాలని దీనికి చట్టబద్ధత అవసరం అనే భిన్నమైన వాదనలు చాలా కాలం నుండి వినిపిస్తున్నాయి. వయసు పైబడిన తల్లిదండ్రుల బాధ్యతను ప్రయోజకులు అయిన పిల్లలే నిర్వర్తిస్తూ ఉండాలనేది తరచుగా ప్రభుత్వాలు సూచిస్తూ ఉండడం అభినందనీయం. అయితే సమాజంలోక్షేత్రస్థాయిలో చట్టపరంగా ఈఅంశంపైమరింతగా చర్చ జరగాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా సమాజంలో చూస్తున్న అనేక రకాలైన కుటుంబ సమస్యలు పరస్పర విభేదాలు వ్యతిరేక భావనలు ఒకే కడుపులో పుట్టినపిల్లల మధ్య పొడ చూపుతున్న తారతమ్యాలు జీవితం అంటే ఏమిటో తెలియని మానసిక సంఘర్షణల మధ్య వయసులో ఉన్న పిల్లలకు తమకంటే పెద్దవారిపట్ల వినయ విధేయత సంస్కారం



సభ్యత లాంటి భిన్నమైన ఆధారిత భావనలను సమాజ సన్నివేశాలను స్ఫూర్తిగా నిలిచే విధంగా బాధ్యతాయుతంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటి నుండి మరింతగా సన్నద్ధం చేయాల్సి ఉంటుందేమో. అనాదిగా వస్తున్న ప్రజల జీవన విధానాల సంస్కృతి సాంప్రదాయాలు కట్టుబాట్లు విలువలు వైవిధ్యమైన మానవ సంబంధాలు లాంటి వాటి ప్రయోజనాల గురించి ప్రజలకు చెప్పే బోధకులు ప్రజల హృదయాల్లో కరువై పోయారా లేక వినే వాడికి చెప్పేవాడు లోకువ అవుతున్నాడా అనే సందేహం కొన్ని సందర్భాల్లో కలగక మానదు. ఒకప్పుడు సమాజంలో పెద్ద కుటుంబ వ్యవస్థ ఉండేది. కుటుంబంలో తల్లిదండ్రులకు సంతానం కూడా ఎక్కువ ఉండడమే కాకుండా ఆపద సంపద కష్ట సుఖాలలో కుటుంబ వ్యవస్థ బాగోగులను ఉన్న సంతానంలో ఒకరు కాకపోయినా మరొకరికైనా వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల మంచి చెడులను అర్థం చేసుకునే మనస్తత్వం కలిగి ఉండే అవకాశం ఉండేదని చెబుతుంటారు. కానీ గడిచిన మూడు శతాబ్దాల నుండి తల్లిదండ్రుల కుటుంబ వ్యవస్థలో ఎక్కువగా ఇద్దరు పిల్లలతో మాత్రమే ఆయా కుటుంబ పరిసరాలజీవన విధానాలను ప్రభావితం చేస్తున్నాయి. ఈ క్రమంలో కుటుంబ వ్యవస్థ చాలా చిన్నదిగా ఉంటూ ఇతరుల మీద ఆధారపడాల్సి రావడం ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు తమకు తాముగా పరిష్కరించుకోలేకపోవడం ఒక ఎత్తు అయితే సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేవారు లేకపోవడం మరోఎత్తు అవుతుంది. కొన్ని సందర్భాల్లో పరిసరాల ప్రభావమో లేకుంటే ఆధునిక సంస్కృతిలో వస్తున్న భిన్న మార్పుకావచ్చేమో కానీ తల్లిదండ్రులు వారిపిల్లల పెంపకంలో విజ్ఞత సంస్కారం పట్ల ఆసక్తిని కనపరిచే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నా చాలా సందర్భాల్లో వృద్ధులైన తల్లిదండ్రుల బాగోగులు చూసుకుని వారికి ఆసరాగా నిలిచే ప్రయోజకులైన కుటుంబ సభ్యులు లేకపోవడం, అంతర్గతంగా మానసిక ఒత్తిడిని భరిస్తున్న అనేకమంది తల్లిదండ్రులు గాథలు వర్ణనాతీతం. కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉంటేనే సమాజంలోశాంతియుత జీవనానికి మార్గం సుగమం అవుతుంది. లేకుంటే నిరంతరం ఏదోఒక సంక్షోభంతో జీవితం పరిసమాప్తం అవుతున్న సందర్భాలు లేకపోలేదు. దీనికి ప్రధానంగా మానవుల మధ్య అంతర్గతంగా అత్యున్నతమైన విలువలుకలిగినటువంటి సత్సంబంధాలు లేకపోవడం, కాలానుగుణంగా తప్పనిసరిగా కొన్నిసార్లు పోషించినపిల్లల మీదనే ఆధారపడాల్సిన పరిస్థితి వస్తుంది. ఏదిఏమైనప్పటికీ తల్లిదండ్రులు తమ పిల్లలను పెంచేవిధానంలో ఆత్మీయత అనురాగాలు మానవత్వం పరస్పర సహకారం, సభ్యతా సంస్కారం సానుభూతి, మానవీయ కోణాలతో కూడినఉత్తమమైన, బాధ్యతాయుతమైన విలువల లాంటి లక్షణాలు చిన్ననాటి నుండే మరింతగా పెంపొందించే ప్రయత్నం చేస్తే ఆధునిక జీవన నాగరికత ప్రపంచంలో మానవ సంబంధాల మధ్య అగాధం ఏర్పడకుండా ఉండడమే కాకుండా వివేకం విచక్షణ కలిగి మంచి ఆలోచన దృక్పథంతో ఉండే కుటుంబ వ్యవస్థ సమాజానికి మార్గదర్శకంగా ఉండే అవకాశం లేకపోలేదు. ●

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# అధికార పీఠంపై 25 యేళ్లు... ప్రధాని మోడీకి సెల్యూట్ చేస్తున్నా



**- మంత్రి నారా లోకేష్ ట్వీట్**

విజయవాడ, మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత రాజకీయ చరిత్రలో ఒక కొత్త రికార్డు సృష్టించారు. దేశంలో సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా పనిచేసిన వ్యక్తిగా ఆయన నిలిచారు. 25 ఏళ్లుగా ఆయన అధికార పీఠంపై ఉన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలం పనిచేసిన ఆయన, ఆ తర్వాత 2014 నుంచి భారతదేశ ప్రధానిగా అధికారంలో కొనసాగుతున్నారు. దీనిపై ఎపి విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ తనదైన శైలిలో స్పందించారు. ఈ చారిత్రక ఘనత సాధించిన ప్రధాని మోడీకి సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు. "ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి, భారతదేశ చరిత్రలోనే సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా పనిచేసిన వ్యక్తిగా మీరు సరికొత్త జాతీయ రికార్డును నెలకొల్పిన ఈ చారిత్రక సందర్భంలో మీకు నా హృదయపూర్వక అభినందనలు. ఏకంగా 8,931 రోజులు అధికారంలో కొనసాగడం అనేది ఒక అద్భుతమైన, అసాధారణమైన మైలురాయి. దశాబ్దాలుగా ప్రజాసేవ, దేశ నిర్మాణం పట్ల మీకున్న అచంచలమైన నిబద్ధతకు, అంకితభావానికి ఈ ఘనత అద్దం పడుతోంది. మీ అవిశ్రాంత నాయకత్వం, స్పష్టమైన దార్శనికత, భారతదేశ ప్రగతిపై మీకున్న ఏకాగ్రత దేశవ్యాప్తంగా లక్షలాది మందిలో స్ఫూర్తిని నింపుతూనే ఉన్నాయి. అయ్యా, ఈ చారిత్రాత్మక విజయం సాధించినందుకు మీకు మరోసారి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అంటూ మంత్రి నారా లోకేష్ తన పోస్టులో పేర్కొన్నారు.

# బిసిలకు అండదండ టిడిపి

**• కేబినెట్‌లో 8 మందికి మంత్రి పదవులు తెలుగుదేశం ఘనత**

**• నూజివీడులో వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ చేసిన మంత్రులు సవితమ్మ, పార్థసారధి**

నూజివీడు, మార్చి 22 ప్రభాతవార్త: బిసిలకు పెద్దపీట వేసి కేబినెట్‌లో 8 మందికి మంత్రి పదవులు ఇచ్చిన ఘనత టిడిపికే దక్కుతుందని రాష్ట్ర మంత్రి సవితమ్మ అన్నారు. ఏలూరు జిల్లా నూజివీడులో ఆదివారం వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రి సవితమ్మ మాట్లాడుతూ బిసిలకు వెన్నుముక తెలుగుదేశం పార్టీ అని, బిసి వర్గాలకు అణగారిన వర్గాలకు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా పునాది వేసింది నందమూరి స్వర్గీయ ఎన్‌టి రామారావు అని అన్నారు. ఆ పునాదుల మీద కోటను కట్టింది మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. గతంలో కూలీ, నాలీ చేసుకుంటూ జీవనం కొనసాగించిన వెనుకబడిన తరగతులు ఆనాడు నందమూరి తారక రామారావు పెట్టిన రాజకీయ భిక్షతో అనేకమంది చట్ట సభలకు ప్రవేశించి సమాజానికి ఎన్నో సేవలు చేస్తున్నారన్నారు. ఆనాడు నందమూరి తారక రామారావు ఆస్తి హక్కులో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం కానీ చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించడం కానీ, అన్న నందమూరి తారక రామారావు చేసిన కృషి అని కొనియాడారు. వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ చేయడం నాకు ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. కొండలను పిండి చేసి ఎక్కడ కట్టడాలు కట్టిన దేశం నలుమూలల వడ్డెర జాతి శ్రమ ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ నాడు చరిత్రకారులు చరిత్రను విస్మరించి చరిత్రలో కొంతమంది బిసి, ఎస్టీ, ఎస్సీ నాయకులను చరిత్రలో చేర్చకుండా కనుమరుగు చేశారని పేర్కొన్నారు. దానికి ఉదాహరణ పల్నాడుకి చెందిన యాదవ నాయకుడు, కర్నూలుకు చెందిన వడ్డే ఓబన్న ఇలా చరిత్రలో పరిశీలిస్తే వెనుకబడిన తరగతుల పోరాట వీధులు నాయకులు ఒక్కొక్కటిగా బయటికి తీస్తున్నామని పేర్కొన్నారు. బిసిలు అంటే మాట మీద నిలబడే వ్యక్తిత్వం ఉన్న నాయకులు అని గుర్తు చేశారు. బిసి రక్షణ చట్టం అమలు చేసే ప్రయత్నంలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. బిసిలకు ముఖ్యంగా వడ్డెరకు మైనింగ్ వ్యాపారంలో రిజర్వేషన్ కల్పించడం కోసరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గౌడ్ సంఘ చైర్మన్, వడ్డెర సంఘ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.



# తెలియని లింకులు క్లిక్ చేస్తే బ్యాంకు ఖాతాలు ఖాళీ

**- యాండ్రాయిడ్ ఫోన్ వినియోగదారులు**


**అప్రమత్తంగా ఉండాలి: డిజిపి హరీష్ కుమార్ గుప్తా**

విజయవాడ, మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి: యాండ్రాయిడ్ ఫోన్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, తెలియని లింకులు క్లిక్ చేస్తే బ్యాంకు ఖాతాలు ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని ఆంధ్రప్రదేశ్ డిజిపి హరీష్ కుమార్ గుప్తా హెచ్చరించారు. ముఖ్యంగా "ఎపికె ఫైళ్లు" రూపంలో వస్తున్న కొత్త తరహా సైబర్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలని కోరుతూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సైబర్ నేరగాళ్లు ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారని డిజిపి తెలిపారు. "గ్యాస్ కనెక్షన్ ఇకెవైసి చేయాలని, ప్రభుత్వ పథకాలకు అర్హులయ్యారని నమ్మించి ఎపికె ఫైళ్లు డౌన్‌లోడ్ చేయిస్తారు. ఆ తర్వాత మీ వ్యక్తిగత, బ్యాంకు వివరాలు సేకరించి ఫోన్‌ను తమ ఆధీనంలోకి తీసుకుంటారు. వెంటనే బ్యాంకు ఖాతా నుంచి డబ్బులు మొత్తం కాజేస్తారు" అని ఆయన వివరించారు.

వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా మాధ్యమాల్లో వచ్చే ఎపికె ఫైళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ డౌన్‌లోడ్ చేయవద్దని సూచించారు. ఒకసారి ఈ ఫైల్స్ ఇన్‌స్టాల్ చేస్తే ఫోన్‌లోని ఎస్ఎంఎస్‌లు, కాంటాక్టులు, పాస్‌వర్డ్‌లు నేరగాళ్ల చేతికి చిక్కుతాయన్నారు. పొరపాటున ఎవరైనా ఇలాంటి మాల్వేర్ ఇన్‌స్టాల్ చేస్తే వెంటనే ఫోన్‌ను రీబూట్ చేయాలని సూచించారు. అలాగే, ఫోన్ సెట్టింగ్స్‌లో "ఇన్‌స్టాల్ ఫ్రమ్ అన్నోన్ సోర్సెస్" ఆప్షన్‌ను డిజేబుల్ చేసుకోవడం సురక్షితమని తెలిపారు.

"డిజిటల్ అరెస్ట్" పేరుతో ఎవరైనా వీడియో కాల్ చేసి బెదిరిస్తే భయపడ వద్దని, మన దేశ చట్టాల్లో అలాంటిదేమీ లేదని స్పష్టం చేశారు. ఎవరైనా మోసపోయినట్లు గుర్తిస్తే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి" అని డిజిపి హరీష్ కుమార్ గుప్తా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## తిరుమల సమాచారం



### 30 నుండి శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు

తిరుమల, మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి: వేసవి తాపం నుండి ఏడుకొండలు వేంకటేశ్వరస్వామి ఉత్సవర్లకు ఉపశమనం కల్పించే వసంతోత్సవాలు ఈ నెల 30 నుండి మూడురోజులు నిర్వహిస్తారు. వైఖానస ఆగమం ప్రకారం వసంతోత్సవాలు ఆలయానికి పడమర వైపు ఉన్న వసంత మండపంలో అర్చకులు శాస్త్రోక్తంగా జరిపించనున్నారు. ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమికి ముగిసేటట్లుగా ఈ ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. మార్చి 30న ఉదయం 6.30 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ మలయప్ప స్వామివారు నాలుగు మాడవీధులలో ఊరేగుతారు. అనంతరం వసంతోత్సవ మండపానికి వేంచేపు చేస్తారు. ఇక్కడ వసంతోత్సవ అభిషేక నివేదనలు పూర్తయిన అనంతరం తిరిగి ఆలయానికి చేరుకుంటారు. రెండవరోజు మార్చి 31న శ్రీ భూ సమేత శ్రీ మలయప్ప స్వామి వారు ఉదయం 8 నుండి 10 గంటల వరకు బంగారు రథాన్ని అధిరోహించి తిరుమాడ వీధులలో ఊరేగుతారు. అనంతరం వసంత మండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు. చివరిరోజు ఏప్రిల్ 01న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారితో పాటుగా శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, శ్రీ రుక్మిణి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగి సాయంకాలానికి ఆలయానికి చేరుకుంటారు. ఈ సందర్భంగా ప్రతి రోజు మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. కాగా ప్రతి రోజు సాయంత్రం 6 నుండి 6.30 గంటల వరకు ఆస్థానం ఘనంగా నిర్వహిస్తారు. వసంత ఋతువులో శ్రీ మలయప్పస్వామి వారికి జరిగే ఈ ఉత్సవానికి 'వసంతోత్సవ'మని పేరు ఏర్పడింది. ఈ క్రతువులో సుగంధ పుష్పాలను స్వామికి సమర్పించటమే కాక వివిధ ఫలాలను కూడా నివేదించడం ఈ వసంతోత్సవంలో ప్రధాన ప్రక్రియ. వసంతోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీవారి ఆలయంలో మార్చి 30 నుండి ఏప్రిల్ 01వ తేదీ వరకు మూడురోజుల పాటు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను, మార్చి 31న అష్టదళ పాద పద్మారాధన సేవను టిటిడి రద్దు చేసింది.



### శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల, మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూసంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరిహరణ్‌దాస్ శర్మ, రిజిస్ట్రార్ శ్రీనివాస్ శర్మ, హైకోర్టు జస్టిస్ హిమబిందు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### గోవిందనామంతో ముక్తి: నైనా జైస్వాల్



తిరుమల, మార్చి 22 ప్రభాతవార్తప్రతినిధి: కలియుగదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరుడు అందరి దేవుడని మనసారా వేడుకుంటే కరుణిస్తాడని టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ విశ్వాసం వ్యక్తం చేశారు. గోవింద అని పిలిస్తే అందరి కష్టాలు తొలగిస్తాడని ఆమె భక్తిపారవశ్యం చెందారు. తన పుట్టినరోజు సందర్భంగా శ్రీవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రపంచంలోని ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆదేవుని ఆశీస్సులు కలగాలని వేడుకున్నానన్నారు. కుటుంబ సభ్యులతో ఉదయం ఆమె విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదం అందచేశారు. ఆమెతోపాటు టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి, పారిశ్రామికవేత్త జి.పృథ్వీరెడ్డి ఉన్నారు.

# నీరు జీవనాధారం



## ప్రతి నీటి బొట్టును సంరక్షిద్దాం

**వరల్డ్ వాటర్ డే సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి వాసంశెట్టి సుభాష్ సందేశం**

విజయవాడ, మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి: నీరు మనిషి జీవనానికి ప్రాణాధారమని, నీరు లేకుండా జీవనం అసాధ్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా మంత్రి రాష్ట్ర ప్రజలకు పలు సూచనలు చేశారు. భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణను తమ బాధ్యతగా తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా తాగునీటి సమస్య రోజురోజుకి పెరుగుతోందని, ఈ పరిస్థితుల్లో నీటి వినియోగంలో మితవ్యయం పాటించడం అత్యంత అవసరమని తెలిపారు. వర్షపు నీటిని నిల్వ చేయడం, నీటి వృథాను నివారించడం, చెరువులు, కాలువలు, నదులను పరిరక్షించడం ద్వారా నీటి వనరులను కాపాడుకోవచ్చునని చెప్పారు. ప్రతి ఇంట్లో, ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో నీటి సంరక్షణపై, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచాలని, నీరు ఉన్నప్పుడే దాని విలువను గుర్తించి జాగ్రత్తగా వినియోగించుకోవాలని మంత్రి సుభాష్ సూచించారు. నీటిని ఆదా చేయడం అంటే మన భవిష్యత్‌ను కాపాడుకోవడమే అని మంత్రి సుభాష్ అన్నారు. నీటి సంరక్షణ ఒకరి బాధ్యత మాత్రమే కాకుండా సమాజం మొత్తం బాధ్యత అని, అందరూ కలిసి పనిచేస్తేనే భవిష్యత్ తరాలకు తగినంత నీటిని అందించగలమని మంత్రి పేర్కొన్నారు. ఈ వరల్డ్ వాటర్ డే సందర్భంగా ప్రతి ఒక్కరూ నీటిని సంరక్షించేందుకు సంకల్పం చేయాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

# తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని జగన్ ప్రజలను ఏం ఉద్ధరిస్తారు



వెంకటగిరి, మార్చి 22 ప్రభాతవార్త: సొంత తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని జగన్‌మోహన్ రెడ్డి ఇక ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ నిలదీశారు. మహిళల ఆస్తి హక్కుల అంశాన్ని కేంద్రంగా చేసుకుని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నా ఆయనలో రవ్వంత కూడా చలనం లేకపోవడం దారుణమన్నారు. విజయమ్మ లేఖకు ప్రతిస్పందనగా వెలువడిన కౌంటర్ నోట్‌లో పలు ప్రశ్నలు లేవనెత్తుతూ, ఇది కేవలం కుటుంబ వ్యవహారం కాదని, మహిళల హక్కులకు సంబంధించిన విషయం అని పేర్కొన్నారు. తండ్రి అధికార కాలంలో భారీగా ఆస్తులు కూడబెట్టినట్టు ఆరోపణలు ఉన్న జగన్.. చట్టం ప్రకారం తల్లి, చెల్లికి వాటాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. మహిళల ఆస్తి హక్కులను కాపాడాలంటే మహిళా లోకం స్పందించాలని పిలుపునిచ్చారు. తల్లి, చెల్లికి న్యాయం చేయని వ్యక్తి ప్రజలకు ఏం న్యాయం చేస్తాడని ప్రజలు ఆలోచించాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు.

# వేటగాళ్ల ఉచ్చులో పడి ఒకరి మృతి



పీలేరు/గుర్రంకొండ, మార్చి 22 ప్రభాతవార్త; వేటగాళ్ళ ఉచ్చులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఉమ్మడి చిత్తూరు జిల్లా వాల్మీకిపురం మండలం తరిగొండ గ్రామం ప్యారం పల్లి ఫారెస్ట్ బీట్‌లో చోటు చేసుకొంది. వివరాలు ఇలా వున్నాయి. అడవి పందుల కోసం అమర్చిన విద్యుత్ తీగలు తగిలి ప్యారంపల్లికి చెందిన సుబ్రహ్మణ్యం యాదవ్ అక్కడికక్కడే మృతి చెందారు. వేటగాళ్ళు నేరాన్ని తారుమారు చేసేందుకు మృతదేహం ప్రమాదం జరిగిన ప్రదేశం నుండి వ్యవసాయ పొలంలో పడేసి అనుమానం రాకుండా కుట్రలు పన్నినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న వారి కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని బోరున విలపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వాల్మీకిపురం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కుటుంబ యజమాని మృతి చెందడంతో ప్యారంపల్లిలో విషాదఛాయలో అనుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిటకిట



శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం భక్తుల నిరీక్షణ

శ్రీకాళహస్తి, మార్చి 22 ప్రభాతవార్త: దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిట కిట లాడింది. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిక్కిరిసింది. ఆలయాధికారుల అంచనాల మేరకు ఆదివారం సుమారు 30 వేల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉండవచ్చునని అంచనా. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు వెంటకస్వామి, సుదర్శనం వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఇఓ బికె వెంకటేశు స్వయంగా సిబ్బందితో కలసి కంచుగడప వద్ద, రాహుకేతుదోష నివారణ పూజలు జరిగే చోట ప్రత్యేకంగా తిరుగుతూ పర్యవేక్షించగా గేట్ల వద్ద సిబ్బంది అప్రమత్తమయ్యారు. క్యూలైన్లలో దళారులను క్రమబద్దీకరించాలని సిబ్బందికి సూచించారు.




### టిటిడికి కోటి విరాళం

తిరుమల, మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి: చెన్నైకు చెందిన సుబ్బారావ్ అపారల్స్ సంస్థ టిటిడి బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి ఆదివారం కోటి రూపాయలు విరాళంగా అందించింది. దాత జే.రాజా రమేష్ తిరుపతిలో టిటిడి అదనపు ఇఒ సి.హెచ్. వెంకయ్య చౌదరికి విరాళం చెక్కును అందజేశారు. టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

### శ్రీశైలం మల్లన్నకు రూ.7.19 కోట్ల ఆదాయం

శ్రీశైలంప్రాజెక్టు, మార్చి 22 ప్రబాతవార్త: అష్టదశ శక్తిపీఠం ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మల్లన్నకు రికార్డు స్థాయిలో ఆదాయం పెరిగింది. శ్రీశైల దేవస్థానంకు భక్తుల నుండి గత 30 రోజుల్లో హుండిల ఆదాయం రూ.7,19,58,064/-ల నగదు భక్తుల నుండి రాబడిగా లభించింది. శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల దర్శనార్థం భక్తుల సంఖ్య పెరగడంతో దేవస్థానం నిత్యం రద్దీని తలపిస్తున్నది. ఈక్రమంలోనే దేవస్థానంకు దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. దేవస్థానం హుండిల లెక్కింపుల్లో బంగారు, వెండి కూడా లభిస్తుండగా విదేశీ కరెన్సి కూడా వస్తోంది.

### హనుమంత వాహనంపై శ్రీరాముడి తేజసం



తిరుపతి, మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు ఆదివారం ఉదయం స్వామివారు హనుమంత వాహనంపై అభయమిచ్చారు. గజరాజులు, వృషభాలు, అశ్వాలు ముందు కదులుతుండగా, భజన బృందాలు కోలాటాలు ఆడుతుండగా స్వామివారు ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించారు. త్రేతాయుగంలో రామభక్తునిగా, భగవద్భక్తులలో అగ్రగణ్యుడుగా ప్రసిద్ధిగాంచిన వాడు హనుంతుడు. హనుమంతుడు తనను సేవించే భక్తులకు ఆత్మోన్నతిని ప్రసాదిస్తున్నాడు. అనంతరం శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరాములవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు. రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు గజ వాహనంపై రాములవారు భక్తులకు కనువిందు చేశారు. వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, డిప్యూటీ ఇఒ నాగరత్న, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# కోర్టుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

**• రూ.8.5 కోట్ల నిధులతో ఎస్.కోటలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నిర్మాణం**

**• కోర్టు కాంప్లెక్స్‌కి భూమి పూజ చేసిన హైకోర్టు న్యాయమూర్తులు**



ఎస్.కోట (విజయనగరం జిల్లా), మార్చి 22 ప్రభాతవార్త: సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రంలో గల వివిధ కోర్టులకు నూతన భవనాల నిర్మాణం మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి, రాష్ట్ర లోక్ అదాలత్ చైర్మన్ చీకటి మానవేంద్రనాధ్ రాయ్ స్పష్టం చేశారు. జిల్లాలోని ఎస్.కోట పట్టణంలో రూ.8.5 కోట్ల సిపిడబ్ల్యు (సెంట్రల్ పబ్లిక్ వర్క్స్) నిధులతో చేపట్టనున్న జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవన నిర్మాణానికి హైకోర్టు న్యాయమూర్తి జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జి తర్లాడ రాజశేఖర రావు, హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి చీకటి మానవేంద్ర నాధ్ రాయ్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత, జిల్లా కలెక్టర్ రామసుందర్ రెడ్డి, జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్, పార్వతీపురం ఎస్పీ మాదవరెడ్డి, ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి కనకలక్ష్మి ఆదివారం భూమి పూజ చేశారు. అనంతరం పట్టణంలోని శ్రీవెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సభలో హైకోర్టు న్యాయమూర్తి మానవేంద్రనాధ్ రాయ్ మాట్లాడుతూ కోర్టులను ఆశ్రయించిన కక్షిదారులకు న్యాయం అందించే దిశగా కోర్టులను తీర్చిదిద్దుతున్నామని న్యాయవాదులు కూడా పెండింగులో ఉన్న కేసుల పరిష్కారానికి న్యాయమూర్తులకు సహకరించాలని ఆయన సూచించారు. జిల్లా అడ్మినిస్ట్రేషన్ హైకోర్టు న్యాయమూర్తి తర్లాడ రాజశేఖర్ రావు మాట్లాడుతూ కేసుల పరిష్కారంలో న్యాయవాదులు చొరవ తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా హైకోర్టు న్యాయమూర్తులను ఉమ్మడి జిల్లాల్లోని ఎస్.కోటతో పాటు వివిధ కోర్టులకు చెందిన న్యాయమూర్తులు, న్యాయవాదులు ఘనంగా సన్మానించారు.



### శ్రీరామనవమికి మందిరాలు ముస్తాబు

శ్రీకాళహస్తి, మార్చి 22 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పట్టణంలోనూ, పరిసర గ్రామాల్లో శ్రీరామమందిరాలు నవమి ఉత్సవాలకు ముస్తాబౌతున్నాయి. ఈ నెల 27 శ్రీరామనవమి కావటంతో గ్రామాల్లో సందడి నెలకొంది. అంతేకాక శ్రీకాళహస్తీశ్వరాలయంలో కూడా శ్రీరాముని కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ ఏడాది కొత్త ఇఓ, కొత్త ధర్మకర్తల మండలి చైర్మన్ సారధ్యంలో ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఆలయ ఇఓ బికె వెంకటేశులు భారీ ఎత్తున నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. సాధారణంగా శ్రీరామ నవమి ఉత్సవాల్ని పట్టణంలోనే కాకుండా పల్లెల్లో కూడా వైభవంగా నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాముల త్యాగం అజరామరం

**చెన్నైలోని అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక భవన సందర్శనలో మంత్రి దుర్గేష్**

విజయవాడ, మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను ఫణంగా పెట్టిన అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక భవనాన్ని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందు దుర్గేష్ చెన్నైలో సందర్శించారు. ఈ సందర్భంగా భవనంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవం కోసం 58 రోజుల పాటు కఠిన దీక్ష చేసి, తుదిశ్వాస వరకు పోరాడిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. చెన్నై మైలాపూర్‌లోని రాయపేట హైరోడ్డులో ఉన్న ఈ భవనం తెలుగు చరిత్రలో ఒక పవిత్ర క్షేత్రమని ఆయన పేర్కొన్నారు. 1956లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొనుగోలు చేసిన ఈ చారిత్రక కట్టడం, 2001లో పునర్నిర్మింపబడి నేటికీ తెలుగు వారి పోరాట స్మృతిగా నిలుస్తోందని గుర్తుచేశారు. శ్రీరాములు గారి త్యాగ ఫలితమే నేటి ఆంధ్రప్రదేశ్ అని ఆయన ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా స్మారక భవనంలోని హాల్‌లో ఏర్పాటు చేసిన అరుదైన చారిత్రక ఛాయాచిత్రాలు ఆనాటి పత్రికా క్లిప్పింగులను మంత్రి తిలకించారు. తెలుగు సంస్కృతిని, శ్రీరాములు జ్ఞాపకాలను కాపాడుతున్న స్మారక సంఘం సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భవన నిర్వహణ, తెలుగు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన సహకారం అందించాలని కోరుతూ సభ్యులు అందజేసిన వినతిపత్రాన్ని మంత్రి దుర్గేష్ స్వీకరించారు. దీనిపై స్పందిస్తూ ఈ భవనానికి వికాసానికి ప్రభుత్వం తరపున పూర్తి మద్దతు ఉంటుందని, ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి సంబంధిత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు.

ఆట

# సన్ రైజింగ్ హైదరాబాద్

*ఇండియన్ రిచ్ క్రికెట్ లీగ్ ఐపీఎల్ టైటిల్ ఫేవరెట్లలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఒకటి. 2013లో లో ఇంట్రీ ఇచ్చిన సన్ రైజర్స్ 2016లో ఛాంపియన్‌గా నిలిచింది. 2018, 2024లో ఫైనల్ చేరినా తృటిలో కప్ మిస్సయింది. టాప్ సిక్స్‌లో అందరూ మ్యాచ్‌విన్నర్లే కాబట్టి ఈసారి భారీ ఆశలతో బరిలోకి దిగుతున్నది. ట్రావిడ్ హెడ్, అభిషేక్, ఇషాన్ కిషన్‌తో టాప్ ఆర్డర్... క్లాసెన్, నితీష్ రెడ్డి, లివింగ్ స్టోన్ రూపంలో మిడిల్ ఆర్డర్ పటిష్టంగా ఉంది. ఆల్‌రౌండర్లు అదనపు బలం. బౌలింగ్ కొంచెం బలహీనంగా ఉన్నా సన్ రైజర్స్ హైరదాబాద్‌ను ప్రమాదకర జట్లలో ఒకటిగా పరిగణిస్తున్నారు.*

## దుమ్మురేపే బ్యాటింగ్ — బౌలింగే అసలు పరీక్ష



ఇషాన్ కిషన్

(వార్త క్రీడా విభాగం) సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఈసారి అత్యంత ప్రమాదకర జట్లలో ఒకటిగా పేరుగాంచింది. దూకుడు బ్యాటింగ్, మ్యాచ్‌గెలిపించే బౌలింగ్ సమన్వయంతో జట్టు సమతుల్యంగా ఉంది. ఈ జట్టులో 3 కీలక ఆటగాళ్లు ప్రత్యేకంగా నిలుస్తున్నారు. వీరే జట్టుకు ప్రధాన బలం.

**అగ్రెసివ్ ఓపెనింగ్**

సన్‌రైజర్స్‌కు ఏ జట్టుకు లేని విధంగా అగ్రెసివ్ ఓపెనర్లు సొంతం. అభిషేక్ శర్మ ప్రస్తుతం అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. ప్రారంభంలోనే వేగంగా పరుగులు సాధించి ప్రత్యర్థి జట్టుపై ఒత్తిడి పెంచుతాడు. తన దూకుడు ఆటతీరుతో మ్యాచ్ గమనాన్ని పూర్తిగా మార్చగలడు. అతని ధైర్యం, స్థిరత్వం జట్టుకు గొప్ప బలం. గత ఐపీఎల్ సీజన్‌లో 193కు పైగా స్ట్రయిక్ రేట్‌తో 439 రన్స్ సాధించాడు. పంజాబ్ కింగ్స్‌పై 55 బంతుల్లో 141 రన్స్ ఇన్నింగ్స్ ఐపీఎల్ 2025కే హైలైట్. ప్రపంచకప్ ఫైనల్‌తో మునుపటి ట్రాక్ అందుకున్న అభిషేక్ బ్యాట్ ఝుళిపిస్తే ఎంతటి బౌలరైనా ధమాలే. మరో ఓపెనర్ ట్రావిస్ హెడ్. ఈ ఆస్ట్రేలియన్ క్రీజ్‌లో కుదురుకుంటే ఇక అంతే. వేగంగా పరుగులు వచ్చిపడాల్సిందే. గత ఐపీఎల్‌లో 162 స్ట్రయిక్ రేట్‌తో 374రన్స్ సాధించాడు. టాప్ త్రిలో ఉన్న మరో బ్యాట్స్‌మెన్ ఇషాన్ కిషన్. గత ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై సెంచరీతో సహా మొత్తం 354రన్స్ చేశాడు. ప్రపంచకప్‌లో ఇషాన్ జోరు చూసిన వారందరూ ఐపీఎల్‌లో ఇషాన్‌ను ఆపడం కష్టమేనని తేల్చేస్తున్నారు. కెప్టెన్‌గా కొత్త బాధ్యతలు మోస్తున్న ఇషాన్.. ఫస్ట్‌డౌన్‌లో సుటబుల్. మిడిల్ ఓవర్లలో నిలబడి అవసరమైన సమయంలో వేగంగా పరుగులు సాధించగలడు. జట్టును ముందుకు నడిపించే శక్తి అతనికి ఉంది.

**క్లాసెన్ కొండంత అండ**

మోస్ట్ వాల్యూబుల్ సౌతాఫ్రికాప్లేయర్ హెన్రిచ్ క్లాసెన్... స్లాగ్ ఓవర్లలో మ్యాచ్‌ను మార్చగల ఆటగాడు. స్పిన్‌ను చీల్చి చెండాడగలడు. కొన్ని బంతుల్లోనే భారీ పరుగులు సాధించగలడు. అతని దూకుడు ఆటతీరు జట్టుకు విజయాన్ని అందించే కీలక అంశం. క్లాసెన్ గత ఐపీఎల్‌లోనూ జోరు చూపాడు. 172 స్ట్రయిక్ రేట్‌తో ఏకంగా 487 రన్స్ సాధించాడు. సన్ రైజర్స్‌కు క్లాసెన్, నితిష్ రెడ్డి, లివింగ్ స్టోన్ రూపంలో పటిష్టమైన మిడిల్ ఆర్డర్ ఉంది. గత ఐపీఎల్‌లో ఆర్సీబీకి ఆడిన ఇంగ్లాండ్ ప్లేయర్ లివింగ్ స్టోన్‌ను వేలంలో సన్‌రైజర్స్ 13కోట్లు వెచ్చింది తీసుకుంది. సూపర్ ఆల్‌రౌండర్ అయిన లివింగ్ స్టోన్ ధనాధన్ బ్యాటింగ్‌తో పాటు ఉపయుక్త స్పిన్నర్‌కు జట్టుకు లాభం.

**బౌలింగ్‌పైనే బెంగ**

సన్‌రైజర్స్ బ్యాటింగ్ పటిష్టంగానే ఉన్నా బౌలింగ్ ఆందోళన రేపుతోంది. పాట్ కమిన్స్ గాయంతో ఆరంభ మ్యాచ్‌లకు దూరం కావడంతో పేస్ అటాక్ బలహీనంగా మారింది. వెటరన్ పేసర్ జయ్‌దేవ్ ఉనద్కత్, శ్రీలంక ప్లేయర్ మలింగపైనే బౌలింగ్ భారం. బౌలింగ్ డిపార్ట్‌మెంట్ మెరుగవాల్సి ఉంది.

**స్థిరంగా రాణిస్తేనే కప్**

ఐపీఎల్ 2026 ప్రారంభం నుంచి స్థిరమైన ప్రదర్శన జట్టును సన్‌రైజర్స్‌ను విజేతగా నిలబెట్టే అవకాశం ఉంది. ఈసారి గత తప్పులను సరిదిద్దుకుని ముందుకు సాగితే జట్టు కప్ గెలిచే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. హైదరాబాద్ జట్టు ఈసారి ఆశాజనకంగా కనిపిస్తోంది. టాప్ ఆర్డర్ ఫామ్ కొనసాగిస్తే జట్టు విజయం సాధించడం కష్టమేమీ కాదు.

**ఎస్ఆర్‌హెచ్ జట్టు(అంచనా)**

ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్(కెప్టెన్, హెన్రిచ్ క్లాసెన్, నితిష్ కుమార్‌రెడ్డి, లివింగ్‌స్టోన్, అనికేత్ వర్మ, హర్షల్ పటేల్, జైదేవ్ ఉనద్కత్, ఇషాన్ మలింగ, హర్ష్ దూబే.



అభిషేక్ శర్మ ధనాధన్‌పై ఆశలు



## కివీస్‌పై సౌతాఫ్రికా గెలుపు

**వెల్లింగ్టన్:** న్యూజిలాండ్, సౌతాఫ్రికాల మధ్య జరుగుతున్న టీ20 సిరీస్ రసవత్తరంగా మారింది. వెల్లింగ్టన్‌లో జరిగిన నాలుగో టీ20లో దక్షిణాఫ్రికా 19 పరుగులతో గెలుపొందింది. దీంతో 5మ్యాచ్‌ల సిరీస్‌లో 2-2తో రెండు జట్లు సమంగా నిలిచాయి. తొలుత బ్యాటింగ్‌చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 164 రన్స్ చేసింది. ఎస్తర్‌హూజిన్ (36బంతుల్లో 57) 7 ఫోర్లు, 3 సిక్సర్లతో టాప్ స్కోరర్‌గా నిలవగా, రుబిన్ హెర్మన్ (28 నాటౌట్), టోనీ డి జోర్జి (23) రాణించారు. కివీస్ బౌలర్లలో కైల్ జేమీసన్2వికెట్లు పడగొట్టాడు. అనంతరం 165 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ 18.5 ఓవర్లలో145 పరుగులకు ఆలౌటైంది. టిమ్ రాబిన్‌సన్ (22 బంతుల్లో 32) టాప్ స్కోరర్‌గా నిలవగా, డేన్ క్లెవర్ (26) పర్వాలేదనిపించాడు. సౌతాఫ్రికా బౌలర్లలో గెరాల్డ్ కొయెట్జీ 3 వికెట్లు పడగొట్టగా, బార్ట్‌మన్, సుబ్రెయన్, కేశవ్ మహరాజ్‌లు తలా రెండు వికెట్లు పడగొట్టారు. అర్థ సెంచరీతో మెరిసిన ఎస్తర్ హుజిన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గెలుచుకున్నాడు.


టాస్ గెలిచిన సౌతాఫ్రికాకు ఆదిలోనే షాక్ తగిలింది. వియాన్ ముల్డర్ డకౌట్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత టోనీ డిజార్జి, హుజిన్‌లు రెండో వికెట్‌కు 81పరుగులు జోడించి సఫారీ ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. టోనీ ఔటైన తర్వాత ఈజులోకి వచ్చిన రుబిన్ హెర్మన్ ధాటిగా ఆడాడు. ఎస్తర్‌హుజిన్ పెవిలియన్ చేరిన తర్వాత ఇన్నింగ్స్ చివర్లో జాసన్ స్మిత్, డియాన్ ఫెరస్టర్‌లు బ్యాట్ ఝులిపించడంతో సౌతాఫ్రికా గౌరవప్రదమైన స్కోరు సాధించింది. అనంతరం ఛేదనలో ఆది నుంచే తడబడిన న్యూజిలాండ్ ఏ దశలోనూ విజయం దిశగా సాగలేదు. సౌతాఫ్రికా,



కొయెట్జీ 3 వికెట్లు

## రివ్వున దూసుకుపోతున్న అతికా

**ఢిల్లీ:** వేగంగా దూసుకుపోయే ఫార్ములావన్‌లో పురుషులదే ఆధిక్యం. ఈ రంగంలోనూ మహిళా రేసర్లు దూసుకువస్తున్నారు. అందునా భారత్‌కు చెందిన 11 ఏళ్ల అతికామిర్ కార్‌రేసింగ్‌లో సంచలనాలు సృష్టిస్తోంది. తన తొలి ప్రయత్నంలోనే రేస్ కార్టింగ్‌లో అంచనాలకు మించి రాణించింది. అద్భుతమైన రేసింగ్‌నైపుణ్యంతో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రస్తుతం భారత్ తరఫున అతికా మిర్ ప్రపంచ వేదికపై అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్న భారతీయ కార్టర్‌గా నిలుస్తోంది. జమ్మూకశ్మీర్‌కు చెందిన అతికా మిర్ ప్రస్తుతం దుబాయ్‌లో నివసిస్తోంది. అతికా రేసింగ్ కుటుంబం నుంచి వచ్చింది. ఆమె తండ్రి ఆసిర్ మిర్ భారత మొట్టమొదటి జాతీయ కార్టింగ్ చాంపియన్. 2021లో అబుదాబిలో జరిగిన ఫార్ములా వన్ సీజన్ ఫైనల్లో లూయిస్ హామిల్టన్, వెర్ స్టాపెన్‌ల మధ్య జరిగిన టైటిల్ పోరును చూసిన తర్వాత అతికా మిర్ రేసింగ్‌పై ఇష్టాన్ని పెంచుకుంది. తండ్రి ప్రోత్సహంతో కార్టింగ్‌లో రివ్వున దూసుకువచ్చింది. నమ్మకం, ఆత్మవిశ్వాసం ఇవాళ తనను రేసింగ్‌ను కెరీర్‌గా ఎంచుకునేలా చేశాయి. ఫార్ములా 1ను చేరుకోవడమే అంతిమ లక్ష్యమని అతికా మిర్ పేర్కొంది. ప్రస్తుతం ఇటలీలో రేసింగ్ చేస్తున్నట్లు అతికా మిర్ తెలిపింది.



## టాప్ కంపెనీల్లో లక్ష కోట్ల మార్కెట్ క్యాప్ కోత




**ముంబయి, మార్చి 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు గడిచిన వారం ఫ్లాట్‌గా ముగిసినప్పటికీ దేశంలోని అత్యంత విలువైన కంపెనీలలో ఒకటైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ భారీ నష్టాలను చవిచూసింది. టాప్10 కంపెనీలలో ఐదు సంస్థలు కలిపి ఏకంగా లక్ష కోట్ల రూపాయలకు పైగా మార్కెట్ క్యాపిటలైజేషన్‌ను కోల్పోయాయి. ఈమొత్తంలో అధికవాటా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌దే కావడం గమనార్హం. గత వారంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మార్కెట్ విలువ ఏకంగారూ. 56,124.48 కోట్లు పతనమైంది. దీంతో ఆ సంస్థ మార్కెట్ క్యాప్ రూ.12,01,267.28 కోట్లకు తగ్గింది. ఇదే బాటలో హిందుస్థాన్ యూనిలీవర్ రూ. 18,009.62 కోట్లు, బజాజ్ ఫైనాన్స్ రూ. 15,338.42కోట్లు నష్టపోయాయి. వీటితో పాటు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ రూ.7,127.63 కోట్లు, ఐసీఐసీఐ బ్యాంక్ రూ. 6,171.72 కోట్లు చొప్పున తమ మార్కెట్ విలువను కోల్పోయాయి. ఈ ఐదు కంపెనీల మొత్తం నష్టం రూ. 1,02,771.87 కోట్లుగా నమోదైంది. బీఎస్ఈ సెన్సెక్స్ కేవలం 30.96 పాయింట్లు (0.04 ), ఎన్ఎస్ఈ నిఫ్టీ 36.6 పాయింట్లు (0.15 ) మాత్రమే నష్టపోయి ఫ్లాట్‌గా ముగిశాయి. మార్కెట్ ట్రెండ్‌పై రెలిగేర్ బ్రోకింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (రీసెర్చ్) అజిత్ మిశ్రా స్పందిస్తూ మార్కెట్లు నెగటివ్ ధోరణితో ఫ్లాట్‌గా ముగిశాయని తెలిపారు. వారం మొదటి మూడు సెషన్లలో సానుకూలంగా ఉన్నప్పటికీ, గురువారం నాటి భారీ పతనం ఆ లాభాలను తుడిచిపెట్టిందని, చివరి రోజు మార్కెట్ ఒడుదొడుకులకు లోనైందని ఆయన వివరించారు. ఒకవైపు కొన్ని దిగ్గజాలు నష్టపోగా, మరోవైపు కొన్ని కంపెనీలు బలమైన లాభాలను ఆర్జించాయి. భారతీ ఎయిర్‌టెల్ మార్కెట్ విలువ గరిష్ఠంగా రూ. 24,462.03 కోట్లు పెరిగి రూ. 10,52,893.75 కోట్లకు చేరింది. ప్రభుత్వరంగ దిగ్గజం ఎస్‌బీఐ కూడారూ. 10,707.52కోట్లు లాభపడి, తన మార్కెట్‌క్యాప్‌ను రూ. 9,76,968.57 కోట్లకు పెంచుకుంది.

## ట్రంప్ క్రిప్టో బిజినెస్ రూ.6700 కోట్ల లాభాలు

**వాషింగ్టన్, మార్చి 22:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుటుంబానికి చెందిన క్రిప్టోకరెన్సీ వ్యాపారం కేవలం ఆరు నెలల వ్యవధిలోనే కళ్లు చెదిరే లాభాలు ఆర్జించింది. సుమారు 6,700 కోట్లు ఆర్జించినట్లు బిజినెస్ నిపుణులు చెపుతున్నారు. దశాబ్దాలుగా ట్రంప్ ఆర్గనైజేషన్‌కు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న రియల్ ఎస్టేట్, గోల్ఫ్ కోర్సుల ఆదాయాన్ని కూడా ఈ క్రిప్టో వ్యాపారం అధిగమించింది.

ట్రంప్ కుటుంబానికి చెందిన వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ అనే సంస్థ ఈ ఆదాయాన్ని ఆర్జించింది. ఇందులో 463మిలియన్ డాలర్లు కంపెనీ టోకెన్ల విక్రయాల ద్వారా రాగా, ట్రంప్ పేరుతో ఉన్న ఒక మెమెకాయిన్ ద్వారా మరో 336 మిలియన్ డాలర్లు సమకూరాయి. ఈ టోకెన్ల అమ్మకాల ద్వారా వచ్చే నికర లాభంలో ట్రంప్ కుటుంబ సంస్థకు 75 శాతం వాటా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ భారీ లాభాల కన్నా ఈ సంస్థలో పెట్టుబడులు పెట్టిన వారి వివరాలు ఇప్పుడు తీవ్ర వివాదానికి, అనుమానాలకు దారితీస్తున్నాయి. ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయడానికి ముందే, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ జాతీయ భద్రతా సలహాదారు షేక్ తహ్నూన్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌కు చెందిన ఒక సంస్థ ఇందులో 49 శాతం వాటాను 500 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేయడం సంచలనం సృష్టిస్తోంది. క్రిప్టో వ్యాపారి జస్టిన్ సన్ భారీగా ట్రంప్ టోకెన్లు కొనడం, ఆ తర్వాత ఆయనపై అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ దర్యాప్తును నిలిపివేయడం కూడా చర్చనీయాంశంగా మారింది. అధ్యక్షుడిగా ఉంటూనే, తన కుటుంబ వ్యాపారంలోకి విదేశీ ప్రభుత్వాలు, ప్రముఖుల నుంచి భారీగా నిధులు రావడం ప్రయోజనాల ఘర్షణ్ణకు దారితీస్తుందని నైతిక నిపుణులు, ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ట్రంప్ ప్రభుత్వం క్రిప్టో రంగానికి అనుకూలంగా తీసుకుంటున్న నిర్ణయాల వెనుక ఈ పెట్టుబడుల ప్రభావం ఉండొచ్చని సెనేటర్ ఎలిజబెత్ వారెన్ వంటి నేతలు విమర్శిస్తున్నారు.






## 'పాన్' తప్పనిసరిచేస్తూ..
# కొత్త నిబంధనలు

**న్యూఢిల్లీ, మార్చి 22:** ఆదాయపు పన్ను నిబంధనల్లో కేంద్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు చేపట్టింది. ముఖ్యంగా సామాన్యులకు, మధ్యతరగతి వర్గాలకు ఊరటనిస్తూ స్థిరాస్తి కొనుగోళ్లలో పాన్ కార్డు కనీస పరిమితిని భారీగా పెంచింది. ఇప్పటివరకు రూ.10 లక్షలు దాటిన ప్రతి ఆస్తి లావాదేవీకి పాన్ తప్పనిసరి కాగా మారిన నిబంధనల ప్రకారం ఆ పరిమితిని రూ.20 లక్షలకు పెంచుతున్నట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు తెలిపింది.

నగరాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు, ఫ్లాట్లు లేదా ఉమ్మడి అభివృద్ధి ఒప్పందాలు (రిదీతి) చేసుకునే వారికి ఈ నిర్ణయం పెద్ద ఊరటనిస్తుంది. పెరిగిన భూముల ధరలకు అనుగుణంగా ప్రభుత్వం ఈ వెసులుబాటు కల్పించింది. ఏప్రిల్ 1, 2026 నుంచి ఈ కొత్త ఆదాయపు పన్ను నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఆస్తి కొనుగోళ్లతో పాటు ఇతర ఆర్థిక లావాదేవీల్లోనూ కీలక సవరణలు జరిగాయి. ఇదివరకు కార్లు కొంటే ధరతో సంబంధం లేకుండా పాన్ అడిగేవారు.

ఇకపై ద్విచక్ర వాహనాలతో సహా ఏ మోటారు వాహనమైనా దాని ధర రూ.5 లక్షలు మించితేనే పాన్ ఇవ్వాల్సి ఉంటుంది. బ్యాంక్ ఖాతాల్లో ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.10 లక్షలు అంతకంటే ఎక్కువ నగదు జమ చేసినా లేదా విత్ డ్రా చేసినా ఇకపై పాన్ వివరాలు సమర్పించాలి. హోటల్ బిల్లులు, రెస్టారెంట్లు లేదా ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలకు చేసే చెల్లింపుల పరిమితిని రూ.50 వేల నుంచి రూ.1 లక్షకు పెంచారు. ఇన్సూరెన్స్ రంగంలో పారదర్శకత కోసం ఇకపై ప్రతి పాలసీ కొనుగోలుకు పాన్ తప్పనిసరి చేశారు.

## విదేశీ ఇన్వెస్టర్లు రూ.88,180 కోట్లు విత్‌డ్రా




**ముంబయి, మార్చి 22:** భారత స్టాక్ మార్కెట్ చరిత్రలో ఈ ఏడాది మార్చి మాసం మార్కెట్లను వణికించింది. వారం రోజులుగా దలాల్ స్ట్రీట్‌లో విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నట్లు స్పష్టమవుతోంది. కేవలం ఒకే వారంలో సుమారు రూ. 35,475 కోట్ల విలువైన విదేశీ పెట్టుబడులు విత్‌డ్రా అయ్యాయి. మొత్తంగా ఇప్పటివరకు రూ. 88,180 కోట్లు బయటకు వెళ్లడం 2026లోనే అతిపెద్ద రికార్డు. ఇది మార్కెట్ సెంటిమెంట్ ఎంత బలహీనంగా ఉందో సూచిస్తోంది.

స్టాక్ మార్కెట్లను కుదిపేస్తున్న ప్రధాన అంశం పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం. ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ దేశాల ఆర్థిక ధోరణులను మార్చివేస్తున్నాయి. అనిశ్చితి నెలకున్నప్పుడు అంతర్జాతీయ ఇన్వెస్టర్లు రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడరు. వారు తమ పెట్టుబడులను భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల నుంచిఉపసంహరించుకుని, సురక్షితమైన ఆస్తులుగా భావించే బంగారం లేదా అమెరికా డాలర్ల వైపు మళ్లుతారు. దీనినే ఆర్థిక పరిభాషలో రిస్క్‌ఆఫ్ అని పిలుస్తారు. భారత్‌తన చమురు అవసరాలలో దాదాపు 80 శాతం దిగుమతులపైనే ఆధారపడుతుంది. పశ్చిమాసియాలో దాడులు పెరగడం వల్ల చమురు సరఫరాకు ఆటంకం కలుగుతుందనే భయం మార్కెట్లో నెలకొంది. చమురు ధరలు పెరిగితే ప్రభావం రవాణా రంగంపై పడి, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతాయి. ఇది అంతిమంగా ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది.

ద్రవ్యోల్బణం పెరిగితే ఆర్బీఐ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉండదు ఇది కంపెనీల లాభాలకు కోతపెడుతుంది. విదేశీ ఇన్వెస్టర్లు ఈ ముప్పును ముందే పసిగట్టి తమ వాటాలను విక్రయిస్తున్నారు. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లను తరచుగా హాట్ మనీ అని పిలుస్తారు. ఎందుకంటే వీరు లాభాలు ఎక్కడ ఎక్కువగా ఉంటే అక్కడికి వెళ్తారు ముప్పు కనిపిస్తే అంతే వేగంగా బయటకు వచ్చేస్తారు. నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ డేటాను పరిశీలిస్తే ఈ వారం అమ్మకాల పరంపర షాక్‌కు గురిచేస్తోంది. సోమవారం అత్యధికంగా రూ. 10,827 కోట్ల ఉపసంహరణ ప్రారంభమైంది.

### టాటా క్యాపిటల్‌కు 413 కోట్ల
## పన్ను నోటీసులు




**ముంబయి, మార్చి 22:** టాటాగ్రూప్‌లోని ఆర్థిక సేవల సంస్థ టాటా క్యాపిటల్‌కు ఆదాయపు పన్ను శాఖ నుంచి భారీ డిమాండ్ నోటీసు అందింది. 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రీఅసెస్మెంట్ ప్రక్రియలో భాగంగాముంబై పన్నుల శాఖ రూ.413.18 కోట్ల డిమాండ్‌తో నోటీసులు జారీ చేసింది. ఈ డిమాండ్‌లో గణన దోషాలు ఉన్నాయని, దీనిపై రెక్టిఫికేషన్ అప్పీల్ దాఖలు చేయనున్నట్లు టాటా క్యాపిటల్ చెపుతూ ఈ పరిణామం వల్ల సంస్థపై తక్షణమే ఎలాంటి ఆర్థిక ప్రభావం ఉండబోదని స్పష్టంచేసింది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 143(3) రెడ్ విత్ సెక్షన్ 147 కింద డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్ ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. 2026 మార్చి 20న ఈ ఆర్డర్ జారీ కాగా, మరుసటి రోజున దానిని డౌన్‌లోడ్ చేసుకున్నట్లు వివరించింది. ఈ డిమాండ్‌లో రూ.202.72 కోట్ల వడ్డీ కూడా కలిసి ఉంది. చెల్లించిన పన్నుల క్రెడిట్‌లో తేడాలు, కొన్ని ఇతర డిస్అలవెన్స్‌ల కారణంగా ఈ డిమాండ్ వచ్చినట్లు తెలుస్తోంది. ఈ రీఅసెస్మెంట్ వాస్తవానికి టాటా క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (టీసీఎఫ్ఎస్ఎల్)కు సంబంధించినది. ఈ సంస్థ 2023 ఏప్రిల్ 1 నుంచి టాటా క్యాపిటల్‌లో విలీనమైంది. టీసీఎఫ్ఎస్ఎల్ గతంలో టీడీఎస్, టీసీఎస్, అడ్వాన్స్ ట్యాక్స్ రూపంలో 225.89కోట్లు చెల్లించిందని అసెసింగ్ అధికారి కేవలం 16.36 కోట్లను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నారని కంపెనీ తెలిపింది. దీనివల్ల రూ.209.52 కోట్ల మేర షార్ట్ ట్యాక్స్ క్రెడిట్ ఏర్పడిందని, దానిపై పొరపాటున 202.72 కోట్ల వడ్డీని కూడా లెక్కించారని పేర్కొంది.



## ఏటిఎం విత్‌డ్రా, యుపిఐ లావాదేవీల్లో మారిన రూల్స్

**ముంబయి, మార్చి 22:** ఏటీఎమ్ నగదు ఉపసంహరణ, యూపీఐ లావాదేవీలకు సంబంధించి ఏప్రిల్ 1 నుంచి బ్యాంకులు నిబంధనల్లో మార్పులు తెస్తున్నాయి. ముఖ్యంగాఈ కొత్త రూల్స్ అమల్లోకి రానున్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ, పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) వంటివి తమ కస్టమర్ల కోసం కొత్త మార్గదర్శకాలను ప్రకటించాయి. ఈ మార్పుల గురించి వినియోగదారులు ముందే తెలుసుకోవడం ద్వారా అనవసర చార్జీలను నివారించుకోవచ్చు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తన ఏటీఎమ్ లావాదేవీల లెక్కింపు విధానంలో మార్పు చేసింది. ఇప్పటివరకు డెబిట్ కార్డు ద్వారా ఏటీఎమ్‌లో తీసిన నగదును మాత్రమే ఉచిత లావాదేవీల పరిమితిలో లెక్కించేవారు. ఏప్రిల్ 1 నుంచి యూపీఐ యాప్‌ల ద్వారా చేసే నగదు ఉపసంహరణలను కూడా ఈ కోటాలోనే పరిగణిస్తారు. హెచ్‌డీఎఫ్‌సీ ఏటీఎమ్‌లలో నెలకు 5 సార్లు, ఇతర బ్యాంకుల ఏటీఎమ్‌లలో (మెట్రోలలో3, నాన్‌మెట్రోలలో5) ఉచితంగా నగదు తీసుకోవచ్చు. ఈ పరిమితి దాటితే ప్రతి లావాదేవీకి రూ.23తో పాటు పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ కొన్ని డెబిట్ కార్డులపై రోజు వారీ నగదు ఉపసంహరణ పరిమితిని తగ్గించింది. రిస్క్ మేనేజ్ మెంట్, కార్డుల వినియోగం తీరు తెన్నుల్లోఏకీకృత విధానం కోసం ఈ మార్పులు చేసినట్లు సమాచారం. పీఎన్‌బీ కస్టమర్లు డెబిట్‌కార్డు రకాన్ని బట్టి రోజుకు గరిష్ఠంగా రూ.50 వేల నుంచి రూ.75 వేల వరకూ నగదును తీసుకోవచ్చు. గతంలో లక్ష వరకూ నగదు ఉపసంహరణకు అనుమతి ఉన్న కార్డుల పరిమితిలో కూడా కోత పడింది. ఇక జియో పేమెంట్స్ బ్యాంక్ తన కస్టమర్ల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి బ్యాంకింగ్ కరస్పాండెంట్ల వద్ద నగదు తీసుకునే కొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఏప్రిల్ 1 నుంచి రూపే ప్లాటినం డెబిట్ కార్డులపై ఉచిత ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ పొందాలంటే, వినియోగదారులు నిర్దేశిత మొత్తంలో ఖర్చు చేయాలనే కొత్త నిబంధనను ఎన్‌పీసీఐ తీసుకొచ్చింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

# పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తాం -ఎపిక్ డైరెక్టర్ రాజేష్



చాట్రాయి, మార్చ్ 22, ప్రభాతవార్త : అనుదీప్ మరణం పై పూర్తి విచారణ జరిపించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్తామని జనసేన రాష్ట్ర కార్యదర్శి, ఎపిక్ డైరెక్టర్ మండల రాజేష్ అన్నారు. ఆదివారం ఇటీవల మృతి చెందిన అంబటి అనుదీప్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అనుదీప్ మృతి పై అనేక అనుమానాలు ఉన్నందున పూర్తిస్థాయి విచారణ జరిపించాలని కుటుంబీకులు కోరగా ఈ విషయాన్ని 24 గంటలలో పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జనసేన కార్యకర్త చనిపోతే పోలీసులు కేసులు తప్పుదోవ పట్టించారని కుటుంబీకులు చెప్పగా న్యాయం జరిగే వరకు వెన్నంటే ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. నూజివీడు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బర్మా ఫణిబాబు మాట్లాడుతూ జన సైనికుల కోసం పార్టీ నాయకత్వం అహర్నిశలు శ్రమిస్తుందని కార్యకర్త కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# అంగ రంగ వైభవంగా వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ చేసిన మంత్రులు సవిత, పార్థసారథి



నూజివీడు,మార్చి 22 ప్రభాతవార్త: బీసీలకు పెద్దపీట వేసి క్యాబినెట్లో 8 మంది కి మంత్రి పదవులు ఇచ్చిన ఘనత టిడిపికే దక్కుతుందని రాష్ట్ర మంత్రి సవితమ్మ అన్నారు. ఏలూరు జిల్లా నూజివీడు లో ఆదివారం వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రి సవితమ్మ మాట్లాడుతూ బీసీకి వెన్నుముక తెలుగుదేశం పార్టీ అని , బీసీ వర్గాలకు అణగారిన వర్గాలకు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా పునాది వేసింది నందమూరి స్వర్గీయ ఎన్, టి,రామారావు అని అన్నారు. ఆ పునాదుల మీద కోటను కట్టింది మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. గతంలో కూలీ, నాలీ చేసుకుంటూ జీవనం కొనసాగించిన వెనుకబడిన తరగతులు ఆనాడు నందమూరి తారక రామారావు పెట్టిన రాజకీయ భిక్షతో అనేకమంది చట్ట సభలకు ప్రవేశించి సమాజానికి ఎన్నో సేవలు చేస్తున్నారన్నారు. ఆనాడు నందమూరి తారక రామారావు ఆస్తి హక్కులో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం కానీ చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించడం కానీ , అన్న నందమూరి తారక రామారావు చేసిన కృషి అని కొనియాడారు. వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ చేయడం నాకు ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. ఆనాడు బ్రిటిష్ వారిని ఎదిరించి పోరాడిన నర్సారెడ్డి అనుచరులలో ఒక్కరైనా వడ్డే ఓబన్న గొప్ప పోరాట వీరుడని ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. నీతి నిజాయితీ నిబద్ధత ధర్మం తోటి వారికి సహాయం చేయడంలో బీసీలకు బీసీలే చాటి అన్నారు. బీసీలకు పెద్దపీట వేసి నేడు క్యాబినెట్లో 8 మంది బీసీ వర్గాల మంత్రులు ఉన్నామని దానికి కారణం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. కొండలను పిండి చేసి ఎక్కడ కట్టడాలు కట్టిన దేశం నలుమూలల వడ్డెర జాతి శ్రమ ఉంటుందని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ నాడు చరిత్రకారులు చరిత్రను విస్మరించి చరిత్రలో కొంతమంది బీసీ, ఎస్టీ, ఎస్సీ నాయకులను చరిత్రలో చేర్చకుండా కనుమరుగు చేశారని పేర్కొన్నారు. దానికి ఉదాహరణ పల్నాడు కి చెందిన యాదవ నాయకుడు మరియు కర్నూలుకు చెందిన వడ్డే ఓబన్న ఇలా చరిత్రలో పరిశీలిస్తే వెనుకబడిన తరగతుల పోరాట వీధులు నాయకులు ఒక్కొక్కటిగా బయటికి తీస్తున్నామని పేర్కొన్నారు. బి, సీ, లు అంటే మాట మీద నిలబడే వ్యక్తిత్వం ఉన్న నాయకులు అని గుర్తు చేశారు. ఓబన్న జన్మదినాన్ని అధికారికంగా ప్రకటించి కూటమి ప్రభుత్వం బి, సి, ల గౌరవాన్ని పెంచిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. గౌతు లచ్చన్న జన్మదినాన్ని అధికారికంగా ప్రభుత్వం ప్రకటించి బి, సి, ల ఆత్మ గౌరవాన్ని పెంచారన్నారు. 2024-19 లో కార్పొరేషన్లు ప్రవేశపెట్టి బి, సి, లకు వివిధ రకాల ఛైర్మన్ పదవులు ఇచ్చి గౌరవించి బి, సి, లను అక్కున చేర్చుకుంది తెలుగుదేశం పార్టీ అని గుర్తుచేశారు. ఉగాదికి మెగా జాబ్ మేలాను ప్రకటించిన కూటమి ప్రభుత్వం అని అన్నారు. బీసీ రక్షణ చట్టం అమలు చేసే ప్రయత్నంలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. బీసీలకు ముఖ్యంగా వడ్డెరకు మైనింగ్ వ్యాపారంలో రిజర్వేషన్ కల్పించడం కోసరం కృషి చేస్తుందన్నారు. ఇంటికి ఒక పారిశ్రామిక వేత్తను తీర్చిదిద్దాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. వచ్చే సంవత్సరంలో పోలవరం పూర్తి చేసి రైతుల కళ్లల్లో ఆనందం కూటమి ప్రభుత్వం చూస్తుందన్నారు. గత ముఖ్యమంత్రి జగన్ 150, 151 గెలుస్తారని ప్రగాఢ పలుకులు పలికిన ముఖ్యమంత్రి ఏమయ్యారని ప్రశ్నించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు తెచ్చిన ఆస్తి హక్కులో మహిళలకు వాటా కల్పించిన చట్టాన్ని సైతం తుంగలో తొక్కి చెల్లికి తల్లికి అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. రానున్న మూడు సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగాన్ని పూర్తిగా నిర్మూలించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. దేశంలో సగభాగం ఓటు బ్యాంకింగ్ బీసీ , ఎస్సీ, ఎస్టీలు ఉన్నారని అలాంటివారికి అనేక సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఇచ్చే రూ.10, వేల నుండి రూ.20 వేలు పెంచిన కూటమి ప్రభుత్వమని, గౌడ కులస్తులకు బార్ షాపులో పది శాతం రిజర్వేషన్ కేటాయించిన కూటమి ప్రభుత్వము అని గుర్తు చేశారు. నాయి బ్రాహ్మణ సోదరులకు 200 యూనిట్స్ విద్యుత్ రాయితీ చేనేత కార్మికులకు విద్యుత్ రాయితీ, ఇచ్చినా ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. దీపం పథకం ఉచిత బస్సు సర్వీసు తల్లికి వందనం ఎస్సీలకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చి ఆర్థికంగా ఆదుకుంటున్న ప్రభుత్వం మాది అన్నారు. రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలను ఆర్థికంగా సామాజికంగా ఆదుకుంటూ అభివృద్ధిలో ముందుకు తీసుకెళుతున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. డిఎస్సి ద్వారా సుమారు 17 వేల మంది ఉపాధ్యాయ ఉద్యోగాలు నియమించిన ప్రభుత్వం మా ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గౌడ్ సంఘ చైర్మన్ , వడ్డెర సంఘ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# పి జి ఆర్ ఎస్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం మర్చి 22 ప్రభాతవార్త : మార్చి 23 సోమవారం జిల్లా కలెక్టరేట్ తో పాటు డివిజన్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ " అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహించినట్లు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను మీకోసం . ఏపీ .గవర్నమెంట్ .ఇన్ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు కూడా నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలంటే 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

# వాసవి పెనుగొండలో డిపిఓ -ప్రత్యేక పూజలు, సత్కారం

పెనుమంట్ర, మార్చి 22, (ప్రభాతవార్త) : వాసవి పెనుగొండ గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ నగరేశ్వర మహిషాసురమర్దనీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని జిల్లా గ్రామపంచాయతీ అధికారి (డిపిఓ) ఎన్. రామనాధ్ రెడ్డి కుటుంబ సమేతంగా ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా దేవాలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ ఛైర్మన్ కట్టా సత్తిబాబు, వేద పండితులు వేద ఆశీర్వచనాలతో ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తదుపరి వాసవీధామ్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించగా, వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి వేద ఆశీర్వచనాలతో ట్రస్ట్ సభ్యులు కోట్ల రాజా, కోట్ల కృష్ణారావు సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. అలాగే



ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ నక్కా వేదవ్యాస శాస్త్రి, పంచాయతీ కార్యదర్శి టి.వి. కృష్ణారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ జి. భార్గవ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకే 'సైబర్' షాక్: రూ. 12 లక్షలు మాయం..

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -జనసేన నాయకులు అడపా నాగరాజు హెచ్చరిక

టీ నర్సాపురం , మార్చి 22 ప్రభాతవార్త. సైబర్ నేరగాళ్లు సామాన్యులనే కాకుండా ప్రజాప్రతినిధులను కూడా వదలడం లేదు. తాజాగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సైబర్ మాయగాళ్ల ఉచ్చులో చిక్కి ఏకంగా రూ. 12 లక్షలు కోల్పోవడం సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండలంజనసేనపార్టీకార్యాలయంలో మండల అధ్యక్షులు అడపా నాగరాజు స్పందిస్తూ, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు జంగారెడ్డిగూడెంలోని ఇండస్ ఇండ్ బ్యాంక్‌లో ఖాతా ఉంది. ఆయన మొబైల్ ఫోన్‌కు 'మీ బ్యాంక్ ఖాతాకు ఫోన్ నంబర్ లింక్ అవ్వలేదు, ఆర్టీఏ చలానా చెల్లించాల్సి ఉంది' అంటూ ఒక అనుమానాస్పద యాప్ లింక్ వచ్చింది. అది నిజమేనని నమ్మి ఎమ్మెల్యే ఆ లింక్ క్లిక్ చేయగానే, ఆయన ఖాతా నుండి విడతల వారీగా రూ. 12 లక్షలు డెబిట్ అయినట్లు మెసేజ్‌లు వచ్చాయి. వెంటనే ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై జనసేన నాయకులు అడపానాగరాజు మాట్లాడుతూ.. ఒకబాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ఎమ్మెల్యే గారే ఇలాంటి మోసానికి గురవ్వడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజలను దోచుకుంటున్నారని, బ్యాంక్ ఖాతాల పేరుతో వచ్చే ఫేక్ మెసేజ్‌లను నమ్మవద్దని అపరిచిత వ్యక్తులు పంపే లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దని ఓటీపీ వివరాలను ఎవరికీ చెప్పకూడదని తెలియజేస్తూ ఏదైనా అనుమానం వస్తే వెంటనే బ్యాంక్ అధికారులను లేదా పోలీసులను సంప్రదించాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ ఘటనపై ఎస్ఐ క్రాంతికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక ఆధారాలతో



నిందితులను పట్టుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఎంత అవగాహన కల్పిస్తున్నా ఇలాంటి ఘటనలు జరగడం పట్ల పోలీసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఎవరైనా ఇలాంటి మోసానికి గురైతే వెంటనే 1930 కాల్ సెంటర్ కు ఫిర్యాదు చేయాలనీ సూచించారు.

# జేఏసీ వైస్ చైర్మన్‌గా గణపతి



అత్తిలి, మార్చి 22 (ప్రభాత వార్త )పశ్చిమగోదావరి జిల్లా పూర్వపు తణుకు తాలూకా జె ఏ సి కి వైస్ చైర్మన్ గా పి ఆర్ టి యు రాష్ట్ర కౌన్సిలర్, అత్తిలి గోగులమ్మపేట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.గణపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనను జిల్లా పిఆర్టియు జిల్లా అధ్యక్షులు సిహెచ్. చలం, ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు అభినందించారు.జేఏసీ పిలుపుమేరకు పిఆర్టియు కార్యకర్తలను సమాయత్తం చేసి సంఘ పరంగా చేపట్టే పోరాటానికి సహకరిస్తానని గణపతి తెలిపారు.

# ఘనంగా పోలేరమ్మ వారి జాతర

అత్తిలి, మార్చి 22 (ప్రభాత వార్త) అత్తిలి మండలం ఉరదాళ్లపాలెం గ్రామంలో గల పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఓసారి నిర్వహించే ఈ జాతర మహోత్సవాలు సందర్భంగా అమ్మవారి కోసం ప్రత్యేకంగా తాడి చెట్లను ఎంపిక చేసిన ప్రాంతం నుండి ఊరేగింపుగా ఉర దా ళ్ల పాలెం తీసుకు వచ్చి అమ్మవారికి ఊయల సేవా నిర్వహిస్తారు. ఈ సంవత్సరం బల్లిపాడు గ్రామం నుండి తాడి చెట్లను మేళతాళా లు, డప్పుల వాయిద్యాలు, భేతాళ నృత్యలతో ఎడ్లబండ్ల పై ఉర దా ళ్ల పాలెం తరలించారు. అనంతరం అమ్మవారికి ఆలయం వద్ద ఉయ్యాల సేవ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో



భక్తులు అమ్మవారికి నైవేద్యాలను సమర్పించారు. పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

# బలుసులమ్మ వారి జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ

తణుకు, మార్చి 22 ( ప్రభాత వార్త) : తాడేపల్లిగూడెం పట్టణంలో వేంచేసిన బలుసులమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో తణుకు ఎమ్మెల్యే ఆరుమెల్లి రాధాకృష్ణ ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్న ఈ జాతర మహోత్సవంలో తాను కూడా పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. జాతర మహోత్సవాన్ని విజయవంతం చేసిన స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, టిడిపి ఇన్చార్జి వలవల బాబ్జి, కూటమి నాయకులు, ధర్మకర్తల మండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అమలు జరుగుతోందని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు బలుసులమ్మ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యంతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ వెంట తణుకు,అత్తిలి ఏఎంసీ చైర్మన్లు కొండేటి శివ, దాసం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఆగిరిపల్లి రజక సంఘం అధ్యక్షుడుగా సగ్గుర్తి

ఆగిరిపల్లి మార్చి 22 ప్రభాతవార్త. ఆగిరిపల్లి రజక సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా సగ్గుర్తి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా గరిసేపల్లి లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా నైనవరపు వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు మరో 12 మందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సగ్గుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూతనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రజక సంఘం అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి సమిష్టిగా కృషి చేస్తామని పేర్కొన్నారు. సంఘం ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన



ఈ సందర్భంగా వెల్లడించారు. నూతన కమిటీకి పలువురు సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతు ఆదాయం పెంచడం ప్రభుత్వ లక్ష్యం -పొత్తూరి రామరాజు

నరసాపురం రూరల్ ప్రభాత వార్త : నియోజకవర్గంలోని నరసాపురం మండలం చామకూరి పాలెం మోడీ లో ఆదివారం నిర్వహించిన "అన్నదాత సుఖీభవ -- మూడో విడత" కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగంగా ఎన్నికలలో ఇచ్చిన హామీ లో రైతులకు ప్రతి సంవత్సరం 20 వేల రూపాయలు ప్రకటించినది దానిలో భాగంగా ఇటీవల కాలంలో మూడో విడత అన్నదాత సుఖీభవ నిధులు లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్ నందు నమోదు చేసిందన్నారు. ఎల్లప్పుడూ రైతుల సంక్షేమానికే ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రైతులు దేశానికి వెన్నెముకని, వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. "అన్నదాత సుఖీభవ" వంటి కార్యక్రమాల ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతు సంతోషంగా ఉంటేనే ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని, వ్యవసాయ రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే, భవిష్యత్తులో రైతుల ఆదాయం పెంచే దిశగా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. వ్యవసాయం ,ఉద్యాన ,పసుపు పసుపు సమర్థక,మత్స్య ,రంగాల కలిపి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారం. ఈ రంగాలన్నిటిని అభివృద్ధి చేస్తూ రైతు ఆదాయం పెరిగేలా కార్యచరణ కూటమి ప్రభుత్వం చేపడుతుందని అన్నారు అన్నదాత సుఖీభవపై డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో



వాతడి ఉమామహేశ్వరరావు నరసాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగిడి రాంబాబు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు, గుబ్బలహరిచంద్ర , చామకూరి రాంబాబు రామకృష్ణ, మల్లుల రామకృష్ణ, దిలీప్ కుమార్, మురళి స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

ఆగిరిపల్లి మార్చి 22 ప్రభాతవార్త : స్థానిక ఎస్సై కే శుభశేకర్ సిబ్బందితో కలిసి విజయవాడ రోడ్డులో విస్తృతమైన విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగి నప్పుడు ప్రాణాపాయం నుండి రక్షణ పొంద వచ్చని ఆయన తెలిపారు. అలాగే, వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలను తప్ప కుండా పాటించాలని, అతివేగంగా వాహ నాలు నడపరాదని హితవు పలికారు. మైనర్ల కు వాహనాలు ఇవ్వడం వల్ల కలిగే నష్టాలను వారికి వివరించారు.



# కామవరపుకోటలో ముమ్మరంగా జనసేన సభ్యత్వ నమోదు



కామవరపుకోట,మార్చి 22(ప్రభాత వార్త): మండల పరిధిలోని పలు గ్రామాల్లో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా సాగుతోంది. పార్టీ పిలుపు మేరకు ఈ నెల 24వ తేదీతో గడువు ముగియనున్న నేపథ్యంలో, నాయకులు మరియు కార్యకర్తలు గడపగడపకూ తిరుగుతూ సభ్యత్వాలను సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మాట్లాడుతూ.. జనసేన సిద్ధాంతాలకు ఆకర్షితులై యువత, మహిళలు పెద్ద ఎత్తున సభ్యత్వాలు తీసుకునేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. గడువు దగ్గర పడుతుండటంతో ప్రతి ఒక్క అభిమానిని, కార్యకర్తను సమన్వయం చేసుకుంటూ లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. 24వ తేదీ లోపు సభ్యత్వ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసి, పార్టీ బలాన్ని మరింతగా పెంచుతామని ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు.

# మన తెలుగు జాతి జీవన వ్యవస్థలో నిబిడీకృతమైనవి సంస్కృతి సాంప్రదాయాలు

భీమవరం మర్చి 22 ప్రభాతవార్త : మన తెలుగు జాతి జీవన వ్యవస్థలో నిబిడీకృతమైనవి సంస్కృతి సాంప్రదాయాలని అక్షర కిరీటి తెన్నేటి లక్ష్మీ నరసింహ మూర్తి అన్నారు. అరసవల్లి చారిటబుల్ ట్రస్ట్, జిల్లా గోదావరి సాహితీ ప్రభ ఆధ్వర్యంలో గోదావరి సాహితీ ప్రభ, భాషా సాహితీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రతినెల గోదావరి సాహితీ ప్రభ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని వివిధ ప్రతిభ వంతులను విశిష్ట సేవాతత్పరులను గుర్తించి సత్కరిస్తామన్నారు. శ్రీవిజ్ఞాన వేదిక కన్వీనర్ రంగసాయి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తున్న గోదావరి సాహితీ ప్రభ మరిన్ని మంచి భాషా సాహితీ కార్యక్రమాలు చేయాలన్నారు. అమలాపురం, తాడేపల్లి గూడెంకు చెందిన రచయిత పుత్సా కృష్ణకామేశ్వర్, పసుపులేటి రామచంద్రరావు సాహితీ పురస్కారం, మచిలీపట్నంకు చెందిన కళాకారిణీ పిల్లారిశెట్టి శాంతి లకు కళా పురస్కారాన్ని



గోదావరి సాహితీ ప్రభ అందించడం గొప్ప విశేషమన్నారు. భీమవరంలో తెలుగు లోకం పుస్తక ఆవిష్కరణ, అక్షర బ్రహ్మ బిరుదుతో లక్ష్మి నారాయణ మూర్తి లను సత్కరించామన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. అనంతరం ఉగాది పురస్కారాలను అందుకున్న వారిని సత్కరించారు.

# శవం ప్రభుత్వ ఆసుపత్రిలో పంచనామా ఫైర్ స్టేషన్ లో

## - వి. ఆర్. ఓ వైఖరి పై మంత్రికి ఫిర్యాదు

చాట్రాయి, మార్చి 22, ప్రభాతవార్త : మృతుడు అనుదీప్ శవం చింతలపూడి ప్రభుత్వాసుపత్రిలో ఉంటే శవ పంచనామ మాత్రం ఫైర్ స్టేషన్ లో జరిపారని దీనికి చాట్రాయి వీఆర్వో కూడా సహకరించారని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి రూటుని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. శనివారం మంత్రి సారథి మృతుని కుటుంబ సభ్యులు ఇంటికి రాగా చాట్రాయి వీఆర్వో వైఖరి పై ఫిర్యాదు చేశారు. కనీసం శవం దగ్గర కూడా రాకుండా శవ పంచనామా నిర్వహించారని మీరు శవం చూడలేదు కదా రిపోర్ట్ ఎలా రాస్తున్నారని అడిగితే సరైన సమాధానం చెప్పకుండా దాటవేశారని కుటుంబీకులు ఆరోపించారు. దీనిపై కూడా వీఆర్వో పై చర్యలు తీసుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మృతుడు అనుదీపు చనిపోయిన చనిపోయిన దగ్గర నుండి అన్ని అనుమానాలరేకిస్తున్నాయని నిజాన్ని నిగ్గు తేల్చేందుకు తమ సహాయ సహకారాలు కావాలని వేడుకున్నారు. మంత్రి మా ఇంటికి వచ్చారంటే మాకు దేవుడిని చూసినంత ఆనందంగా ఉందని న్యాయం జరుగుతుందని



విశ్వాసం పెరిగిందని చెప్పారు. అందువల్ల విచారణ దీనిలో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిని చేయాలని అప్పుడే నిజాలు నిగ్గు తేలతాయని స్పష్టం చేశారు.

# తూర్పు తాళ్లలో మంచినీళ్లకు కొరత

## నర్సాపురం జనసేన కార్యాలయం వద్ద నిరసన ఎమ్మెల్యే చర్య తీసుకోవాలని డిమాండ్



నరసాపురం ప్రభాతవార్త : పట్టణంలోని మిషన్ హై స్కూల్ రోడ్ లో గల జనసేన పార్టీ కార్యాలయం వద్ద నరసాపురం మండలంలోని తూర్పుతాళ్లు గ్రామం మహిళలు మంచినీటి కోసం ఆందోళన చేపట్టారు. 100 మంది పైగా మహిళలు పార్టీ కార్యాలయం వద్దకు వచ్చి ఎమ్మెల్యే కోసం ఆరా తీశారు. చాలాకాలంగా గ్రామంలోని మంచినీటి సమస్య ఆయనకి చెబుతున్నామని అయినా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో మంచినీటి పథకం అమలులో ఉంది. భారీ చెరువుతోపాటు ఆర్డబ్ల్యూఎస్ వర్క్ చేస్తుంది. కానీ మంచినీరు అందకపోవడం విశేషం. ఎండలు ముదరడంతో తాగునీరు వంటనీరు అంధక అవస్థలు పడుతున్నారు. చాలామంది ఇప్పటికే నరసాపురం నుండి నీరు తెచ్చుకొని తాగటం అలవాటు. చెరువు నీరు ఉప్పునీటి కలుషితం కావడం వచ్చే నీరు కూడా సక్రమంగా రాకపోవడం ఈ సమస్య ఇప్పుడు బాగా ముదరడంతో మహిళలు తూర్పు తాళ్ల నుండి నర్సాపురం కార్యాలయానికి రాక తప్పలేదు. సమస్యను వెంటనే పరిష్కరించాలని రాబోయేది మే నెల కావడం వల్ల మరిన్ని ఇబ్బందులను మేము ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదనగా తెలిపారు. ఎమ్మెల్యే కార్యాలయంలో ఉన్నవారికి మహిళలు ఈ సమస్యలను వెల్లడించారు. ఎమ్మెల్యే తాడేపల్లిగూడెం వెళ్లడంతో అందుబాటులో లేరు.

# నేడు నరసాపురం మార్కెట్ పాట

నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం మార్కెట్ పాట సోమవారం ఉదయం 11 గంటలకు కార్యాలయంలో జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. పాటదారులు సమయానికి పాల్గొని మార్కెట్ పాటకు హాజరు కావలసిందిగా కోరారు. నరసాపురం మార్కెట్ పాటు గత సంవత్సరం ఐదు ఆరుసార్లు వాయిదా పడింది. పాట పూర్తిగా అవడానికి కనీసం రెండు మూడు నెలలు పట్టింది. ఈసారి ఏం జరుగుతుందో చూడాలని పలువురు ఆసక్తిగా ఉన్నారు.

# అమ్మవారి ఆలయాలలో రామరాజు పూజలు



నరసాపురం ప్రభాత వార్త : నరసాపురం రాయపేటలో గల పుంతల ముసలమ్మ ఆలయంలో నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరు రామరాజు ఆదివారం పూజలు జరిపారు. నియోజవర్గ టిడిపి యువత అధ్యక్షులు నాగిడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.





రాను రాను ఆక్వా రంగం అనేక సమస్యలలో బి గుసుకుపోతుంది. కమిషన్ దారుల మోసాలు ఆక్వా ఫీడ్ ఎగుమతిదారుల స్వార్థం అధిక ధరలు రైతుకు గిట్టుబాటు ధర లేకపోవడం తదితర సమస్యలతో సతమతమవుతున్నారు. ఆక్వా రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు ఆదివారం వీరవాసరంలో జరిగిన సభకు నరసాపురం మొగల్తూరు ఎలమంచిలి కోడూరు ఆచంట పాలకొల్లు తదితర ప్రాంతాల నుండి భగవాన్ రాజు ఆధ్వర్యంలో రైతులు తరలి వెళ్లారు. వనామీ సాగు చేసే రైతులు చేపలు సాగు చేసే రైతులు ఇటీవల కాలంలో ఏ విధంగా దగా పడుతున్నది ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు కంకణం కట్టుకున్నారు. నరసాపురం ప్రభాతవార్త

# హెల్మెట్ లేని వాహన దారులకు జరిమానా బదులుగా హెల్మెట్ లు



తక్షణమే హెల్మెట్ల ను కొనుగోలు చేయించారు.

నూజివీడు, మార్చి 22, ప్రభాతవార్త: నూజివీడు మండలం తుక్కులూరు సెంటర్ వద్ద ఎస్ఐ లక్ష్మణ్ బాబు ఆదివారం వాహన తనిఖీలు నిర్వహించారు. జరిమానా కాదు. ప్రాణ రక్షణే ముఖ్యం అని హెల్మెట్లు ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వారికి జరిమానా విధించకుండా హెల్మెట్ లను కొనుగోలు చేయించారు. సాధారణంగా హెల్మెట్ లేని వాహన దారులకు జరిమానాలు విధించడం సహజం. అయితే, నూజివీడు రూరల్ ఎస్ఐ లక్ష్మణ్ బాబు ఒక అడుగు ముందుకు వేసి, కేవలం జరిమానా తో సరి పెట్టకుండా సామాజిక బాధ్యతతో వ్యవహరించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారిని ఆపి, వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. హెల్మెట్ ధరించక పోవడం వల్ల కలిగే ప్రమాదాలను వివరించి, వారిచేత

# అండర్ 23 మెన్ అండ్ ఉమెన్ ఓపెన్ ఛాంపియన్ ఛాంపియన్షిప్ ఉమెన్ విన్నర్ ఢిల్లీ!






ఆయా రాష్ట్రాలకు చెందిన కోచ్లు, టీం మేనేజర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

భీమవరం మార్చి 22 ప్రభాతవార్త : నాలుగు రోజులు పాటు భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన అండర్ 23 మెన్ అండ్ ఉమెన్ ఓపెన్ బాక్సింగ్ జాతీయస్థాయి ఛాంపియన్ షిప్ పోటీల్లో ఉమెన్ విభాగంలో ఢిల్లీ టీం ఓవరాల్ ఛాంపియన్గా నిలిచి సాగి రామకృష్ణంరాజు ట్రోఫీ 2026 గెలుచుకుంది. ద్వితీయ స్థానం పంజాబ్ టీం గెలుచుకున్నట్లు ఇండియన్ ఆమె చూర్ బాక్సింగ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు రాకేష్ మిశ్రా, ఏపీ స్టేట్ అమేచూర్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ చెప్పారు. ఢిల్లీ టీం లో చంచల్ కుమారి, నాన్సి, అర్జు, పూజ, శివాని, జార్జ్ టోమర్, సంజన దేవి, స్మృతి, ఖుషి ఉన్నారు. రన్నర్స్ గా నిలిచిన పంజాబ్ టీం పరదీప్ కౌర్, హర్షదీప్ కౌర్, ఆలీషా, ప్రీతి, ఉమాంగ్ బజాజ్ ఉన్నారు. ఈ సందర్భంగా బాక్సింగ్ జాతీయ అధ్యక్షులు రాకేష్ మిశ్రా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ప్రసిద్ధి చెందిన సాగి రామకృష్ణంరాజు ఇంజనీరింగ్ కళాశాల లో జాతీయస్థాయి ఓపెన్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు బాగా నిర్వహించినందుకు ఏపీ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ తదితరులను అభినందించారు. కార్యక్రమంలో ఐబీ ఎఫ్ సెక్రటరీ రాకేష్ తకరన్, ఆంధ్రప్రదేశ్ ఆమెచూర్ బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ కే బంగారాజు,

# ప్రజాసమస్యలు పరిష్కారమే ధ్యేయంగా సీపీఐ శ్రేణులు ఉద్యమించాలి,

## సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల



పెనుమంట్ర, మార్చి 22, (ప్రభాతవార్త) : ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా సీపీఐ శ్రేణులు ఉద్యమించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపు నిచ్చారు. ఆదివారం పెనుగొండలో పార్క్ వద్ద సీపీఐ పెనుగొండ మండల సమావేశం ఆ పార్టీ మండల సమితి సభ్యుడు మాదాసు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన వాగ్దానాలు అమలుకు ఉద్యమించాలన్నారు. కూటమి నాయకులు అధికారమే ధ్యేయంగా గత ఎన్నికల్లో ఎన్నో హామీలు గుప్పించారన్నారు. ముఖ్యంగా పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు,పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇళ్ళ స్థలాలిచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించి పేదల సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్ళు గడుస్తున్నా ఆ హామీ ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. అలాగే 50 ఏళ్ళు నిండిన ఎస్సీ,ఎస్టీ, బీసీ మహిళలకు నెలకు 3 వేలు పెన్షన్స్ ఇస్తామన్న హామీ, నిరుద్యోగులకు నెలకు 3 వేలు రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీలు నెరవేర్చలేదన్నారు. ఎన్నికల్లో ప్రజలికిచ్చిన ఇలాంటి హామీల అమలుకు నిరంతరం ఉద్యమించి హామీల అమలుకు పూనుకోవాలని భీమారావు కోరారు. సీపీఐ మండల కార్యదర్శి సిద్ధాబత్తుల పరబ్రహ్మం, పెచ్చేటి శ్రీను, గుడాల అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ఎక్కడా త్రాగునీటి కొరత లేకుండా అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలి

## -జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ



ఏలూరు, మార్చి , 22 : (ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా బ్యూరో)జిల్లాలో రానున్న వేసవిలో త్రాగునీటికి ఎటువంటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా ప్రజాపరిషత్ సమావేశపుహాలులో ఆదివారం జరిగిన జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశానికి జెడ్పి చైర్ పర్సన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ జిల్లాలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు 557 ఉండగా, వాటిలో 194 ట్యాంకులలో 75 నుండి 95 శాతం వరకు, 280 చెరువులలో 70 నుండి 50 శాతం వరకు నీటిని నింపడం జరిగిందన్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రానున్న వేసవిలో త్రాగునీటిఎద్దటి రాకుండా సంబంధిత శాఖల అధికారులందరూ కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని అమలు చేయాలనీ, ప్రజల త్రాగునీటి అవసరాలకు తగినవిధంగా మంచినీటి చెరువులన్నింటిని పూర్తిస్థాయిలో నింపుకోవాలన్నారు. జల్ జీవన్ మిషన్ కింద చేపట్టవలసిన పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. కాలువలకు నీటి విడుదల నిలుపుదల చేసే లోగా మంచినీటి చెరువులను నింపుకునేలా పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నీటిపారుదల అడ్డంకిగా ఉన్న తూడు గుర్రపుడెక్కను తొలగించి, శివారు ప్రాంతాలకు సైతం నీటి సరఫరా సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిలాల్లో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందేలా చర్యలు తీసుకోవాలని, ఖాళీగా డాక్టర్లు, సిబ్బంది పోస్టులు భర్తీకి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మంజూరైన రోడ్ల నిర్మాణ పనులు వెంటనే పూర్తిచేయాలని, జిల్లాలో ప్రజలకు అసౌకర్యం ఉన్న రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేయాలన్నారు. జిల్లాలో నిర్మాణం పూర్తి ఐన రైతు సేవా కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్ర భవనాలు వెంటనే వినియోగంలోకి తీసుకురావాలన్నారు. జిల్లాలో గృహ వినియోగదారులకు వంట సరఫరాకు ఎటువంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధుల ప్రోటోకాల్ ను తప్పనిసరిగా పరిటంచాలని అధికారులను ఆదేశించారు. శాసనమండలి సభ్యులు వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఏలూరు జిల్లాలోని పోలవరం మండలం ప్రగడపల్లిలో రైతు సేవా కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్ర భవనాలు నిర్మాణం పూర్తి అయినప్పటికీ విద్యుత్ సౌకర్యం కల్పించని కారణంగా ప్రారంభానికి నోచుకోలేదన్నారు. అదేవిధంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని వివిధ ప్రాంతాలలో రైతు సేవా కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్ర భవనాలు నిర్మాణం పూర్తి అయినప్పటికీ విద్యుత్ సౌకర్యం కల్పించని కారణంగా వినియోగంలోకి రాలేదని, వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో గైనకాలజిస్టులు, పెడీట్రిషియన్ వైద్యుల పోస్టు ఖాళీగా ఉండడంతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, సదరు పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల ఏలూరు జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో అధిక శాతం అబార్షన్లు జరిగాయని వార్తలు వచ్చాయని, వీటిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ జిల్లాలో గృహ వినియోగదారులకు వంట గ్యాస్ సరఫరాలో ఎటువంటి కొరతా లేదన్నారు. జిల్లాలో పైపు లైన్ ద్వారా వంట గ్యాస్ సరఫరా కొన్నిసీట్లు 5 వేల వరకు ఉన్నాయని, వాటిని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం, సంక్షేమ వసతి గృహాలకు కూడా ఎటువంటి కొరతా లేకుండా వంట గ్యాస్ ను సరఫరా చేస్తున్నామన్నారు. వాణిజ్య అవసరాలకు కూడా 10 నుండి 20 శాతం మేర అదనంగా గ్యాస్ సరఫరా చేస్తున్నట్లు జేసీ తెలియజేసారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జుత్తిక నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల నుండి గ్రంథాలయ సెస్సు గా 9 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని, వాటిని గ్రందాయాలయ సంస్థకు జమచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆచంట జెడ్పిటిసి మాట్లాడుతూ అతి తీవ్రమైన వ్యాధి ఎస్ఎంఏ ని ముందుగానే గుర్తించేందుకు బిడ్డ పుట్టిన రెండునెలలలోగా వైద్య పరీక్షలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం నుండి అనుమతులు మంజూరు కోరాలని విజ్ఞప్తి చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.14. 07 కోట్లతో జిల్లాపరిషత్ బడ్జెట్ ఆమోదం-జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజాపరిషత్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి 14 కోట్ల 7 లక్షల 80 వేల రూపాయలతో రూపొందించిన బడ్జెట్ ప్రతిపాదనలను సమావేశం ఆమోదించింది. అదే విధంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను 12 కోట్ల 23 లక్షల 80 వేల కోట్ల రూపాయలతో సవరించిన బడ్జెట్ ను సమావేశం ఆమోదించింది. సమావేశంలో జిల్లాపరిషత్ ఇంచార్జ్ సీఈఓ భీమేశ్వరరావు, పశ్చిమ గోదావరి జిల్లా రెవిన్యూ అధికారి నారాయణరెడ్డి, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని జెడ్పిటిసి లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న మట్టి మాఫియా పట్టించుకోని అధికారులు



మొగల్తూరు మార్చి 22 (ప్రభాతవార్త) పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కాళీపట్నం పడమర పంచాయతీ పరిధి గొల్లపాలెం వెళ్లే రహదారి సమీపంలో మట్టి మాఫియా యదేచ్ఛగా రెచ్చిపోతుండగా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోకుండా ఉండటం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది అనుమతులు లేకుండా రాత్రింబవళ్లు మట్టి తవ్వకాలు సాగుతుండగా ట్రాక్టర్లు లారీలు ద్వారా మట్టిని తరలిస్తున్న దృశ్యాలు స్థానికులను కలవరపెడుతున్నాయి, ఆదివారం స్థానికులు ఆరోపణ ప్రకారం కాళీపట్నంతూర్పు పంచాయతీకి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు యదేచ్ఛగా మట్టి తరలింపు చేస్తుండగా అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు దారి తీస్తుంది మట్టి మాఫియా మరియు అధికారుల మధ్య అనుబంధం ఉందా అనేసందేహాలు ప్రజలలో వ్యక్తం అవుతున్నాయి అక్రమ తవ్వకాలు బహిరంగంగా జరుగుతున్న ఎవరు అడ్డుకోలేకపోవడంతో దీనికి నిదర్శనంగా నిలుస్తుంది ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కాళీపట్నం పడ మర పంచాయతీలో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాల ను అరికట్టాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు, మట్టి మాఫియా కోసం మండల తాసిల్దార్ కే రాజ్ కిషోర్ ను వివరణ అడగగా కాళీపట్నం పడమర పంచాయతీ పరిధి గొల్లపాలెం వెళ్లే రహదారి సమీపంలో తవ్వుతున్న మట్టి మాఫియా వారికి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని ఆయన తెలియజేశారు

# టిడ్కోగృహాల పంపిణీలో ప్రభుత్వ నిర్లక్ష్యం, తీవ్ర జాప్యం : వై.వి విమర్శ



భీమవరం టౌన్, మార్చి 22 : ప్రభాతవార్త : టిడ్కో గృహాల లబ్ధిదారుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం, తీవ్ర జాప్యం తగదని, టిడ్కో ఇళ్ళు లబ్ధిదారు లకు ఇవ్వడంలో ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందని సిపిఎం రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు (వై.వి) విమర్శించారు. సిపిఎం చేపట్టిన జిల్లా ప్రజా చైతన్య పాదయాత్ర ఆదివారం 25వ రోజు పట్టణంలో కొనసాగింది ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జిల్లాలో 8వేల టిడ్కో ఇళ్ళు ఉంటే ఇప్పటివరకు కేవలం 2వేలు వరకు మాత్రమే ఇచ్చారని గుర్తుచేశారు. టిడ్కో గృహాలకు రంగులు మార్చడం తప్ప పేదల బ్రతుకులు మారడం లేదని దుయ్య బట్టారు. ప్రజలకు అందించే పథకాల్లో అవినీతి వలనే స్లాబు లీకేజీలు వస్తున్నాయని అన్నారు. ఎక్కడాలేని చెత్తా చెదారాలు ఇక్కడే ఉన్నాయని దారుణమైన దుర్వాసన వస్తున్నా కనీసం అధికారులకు పట్టదా అని ప్రశ్నించారు. ప్రజలు అనారోగ్యపాలవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ లకు భద్రత లేదని పట్టణాలకు కిలోమీటర్ల దూరంలో టిడ్కో గృహాలు ఇచ్చి బస్సు సౌకర్యం కాని, కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించడం లేదన్నారు. సిపిఎం జిల్లా వ్యాప్తంగా ఈ పాదయాత్ర చేపట్టింది ప్రజల కోసమేనని అన్నారు. పాదయాత్రలో వచ్చిన సమస్య లను పరిష్కరించకపోతే సిపిఎం తరపున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.గాంధీనగర్ లో 79ఏళ్ల స్వాతంత్ర్యంలో వ్యక్తిగత మరుగుదొడ్లు లేకపోవడం దారుణమ న్నారు.ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఎమ్మెల్యే ఇప్పటికీ పట్టించు కోలేదు, మైదాన ప్రాంత గిరిజనులు యానాదులు, చెంచులు కాలనీ పట్ల ఎందుకీ వివక్ష అన్నారు. ఎస్టీలు పేదలు కారా? అంటూ ప్రశ్నించారు నాగరిక సమాజంలో ఇప్పటికీ మరుగుదొడ్లు లేకపోవడం సిగ్గుచేటన్నారు. తక్షణం ఇంటింటి కుళాయి కనెక్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.20 ఏళ్ల క్రితం సిపిఎం నేతృత్వంలో పోరాడి సాధించుకున్న తాడేరు వై ఎస్ ఆర్ కాలనీలో వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రాలో పేద ప్రజలకు చోటు లేదా అని ప్రశ్నించారు. స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్రా పేరుతో చేపట్టే క్లీనింగ్ పేదల కాలనీలో ఎందుకు చేయడం లేదన్నారు. నేడు (23న) భీమవరం లో జిల్లా కలెక్టరేట్ వద్ద జరగనున్న పాదయాత్ర ముగింపు సభకు ప్రజలందరూ తరలిరా వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జే.ఎన్.వి.గోపాలన్ పిలుపునిచ్చారు. 26రోజులుగా 650 కిలోమీటర్లు పైనే సాగిన పాదయాత్రలో 4500 వినతి పత్రాలు ప్రజలు అందించారని ముగింపు సభ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు అందజేయనున్నట్లు గోపాలన్ తెలిపారు. ముగింపు సభకు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కే.లోకనాథం హాజరు కానున్నట్లు జే.ఎన్.వి గోపాలన్ తెలిపారు. ఉదయం 10 గంటలకు విస్సాకోడేరు వంతెన నుండి జిల్లా కలెక్టరేట్ వరకు పాదయాత్ర ర్యాలీగా వెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బి వాసుదేవరావు, జిల్లా కమిటీ సభ్యులు జక్కంశెట్టి సత్యనా రాయణ, గొర్ల రామకృష్ణ, పి పూర్ణ, ఎ అజయ కుమారి, కె.క్రాంతిబాబు, మామిడి శెట్టి రామాంజనేయులు, కానేటి బాలరాజు, ఇంజేటి శ్రీనివాస్, నాయకులు మల్లిపూడి ఆంజనేయులు, పిల్లి ప్రసాద్, బాతిరెడ్డి జార్జి, ఎం.వైకుంఠరావు, షేక్ వలీ పాల్గొన్నారు.

# పిప్పళ్లను సత్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు,

## మండలి చైర్మన్ మోషేన్ రాజు, చినబాబు



భీమవరం మర్చి 22 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ ద్వారా ఉత్తమ సంగీత విద్వంసునిగా ఉగాది పురస్కార అవార్డును అందుకున్న డా పిప్పళ్ల ప్రసాద్ కు శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో భీమవరం శ్రీభీమేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం అభినందన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కార అవార్డును ప్రసాద్ అందుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. భజన సంకీర్తన అనగానే ప్రసాద్ గుర్తుకు వస్తారని, చిన్నతనం నుంచి సంగీతం పట్ల మక్కువతో ప్రసాద్ నేర్చుకున్నారని, తద్వారా దేశ విదేశాల్లో కూడా సంకీర్తనలు అందించారన్నారు. వారి సంకీర్తనలను గుర్తించి ఉగాది పురస్కారాన్ని అందించడం మన పట్టణానికి గర్వకారణమన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు మాట్లాడుతూ ఎంత ఎదిగిన ఒదిగి ఉండాలనే సౌమ్యులు ప్రసాద్ అని, ఒక నిర్దిష్ట జీవితాన్ని ప్రసాద్ గడుపుతున్నారన్నారు. ప్రసాద్ గత 4 దశాబ్దాలుగా సంగీత విద్వాంసులుగా అందరినీ మన్ననలను పొందుతూ అవార్డు సాధించడం అభినందనీయమన్నారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు, కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక రంగంలో రానున్న రోజుల్లో మరెన్నో పదవులను అధిరోహించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారాన్ని అందించడం గొప్ప విశేషమన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన సంగీత విద్వాంసులు పిప్పళ్ల ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందుకున్నారని, అవార్డు అందుకోవడం మన భీమవరం పట్టణానికే గర్వకారణమని అన్నారు. అనంతరం ప్రసాద్ కు జ్ఞాపికతో సత్కరించారు. కార్యక్రమంలో భట్టిప్రోలు శ్రీనివాసరావు, నందమూరి రాజేష్, పాలకోడేటి కార్తీక్, గంగాధర్, కొండ్రు శ్రీనివాస్, పాపోలు ఏడుకొండలు, పిరమిడ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రరాజు పెద్ది వర్మ, షబీన బేగం, ఎండి సరోజినీ తదితరులు పాల్గొన్నారు..

# జనార్ధనవరంలో ఇళ్ల స్థలాలు పై విచారణ ఏమైంది - మంత్రి ఆదేశాలు బేఖాతార్



ప్రభాతవార్త, చాట్రాయి : చాట్రాయి మండలం జనార్ధనవరం గ్రామంలో ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం చేయాలంటూ మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు మాదాసు చంద్రకళ రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు పార్థసారధికి విన్నవించి పదిహేను మాసాలు పూర్తయింది. మంత్రి విచారణ జరపాలని ఆదేశించి పదిహేను మాసాలు పూర్తయినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. వివరాలకు వస్తే జనార్ధనవరం గ్రామంలో నాడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా పట్టాలు పంపిణీ చేయగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పేదలకు ఇచ్చిన పట్టాలను రద్దుచేసి ఇల్లు ఉన్న వారికే పట్టాలు పంపిణీ చేశారని దీనిపై వెంటనే విచారణ జరిపించి అనర్హులకు పట్టాలను రద్దుచేసి అర్హులందరికీ ఇచ్చే విధంగా ఆదేశాలు జారీ చేయాలని మంత్రి దృష్టికి చంద్రకళ తీసుకువచ్చారు. ఎంతోమంది నిరుపేదలు ఇళ్ల స్థలాలు లేక ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు జీవనం సాగిస్తుంటే ఇల్లు కట్టుకున్న వారికే స్థలాలు ఇచ్చారని అందువల్ల ఖాళీగా ఉండిపోయాయని ఆమె విజ్ఞప్తి చేశారు. అర్హులకు ఇవ్వలేదని గతంలో తాము పోరాటం చేసినప్పటికీ నాటి పాలకులు అధికారులు పట్టించుకోలేదని ఆమె ఆరోపించారు. గతంలో ఇచ్చిన పట్టాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి పేదలకు న్యాయం జరిగే విధంగా ఉన్నతాధికారులకు ఆదేశాలు గత ఏడాది జులై నెలలో జారీ చేశారు. అప్పటినుండి ఇప్పటివరకు అధికారులు విచారణలో ఒక అడుగు కూడా ముందుకు వేయలేదు. మంత్రి ఆదేశాలు సైతం బేఖాతరు చేసినా మంత్రులు కూడా దీనిపై ఎప్పుడూ స్పందించిన దాఖలాలు లేవని అందుకే అధికారులు నిమ్మకు నేనెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పార్థసారథి ఉన్నప్పటికీ కనీసం ఇళ్ల స్థలాల పై విచారణ జరగకపోవడం ఆశ్చర్యంగా ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంత్రి ఆదేశాలను రెవెన్యూ అధికారులు ఎందుకు పట్టించుకోవటం లేదనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా మంత్రి పార్థసారథి స్పందించి జనార్ధన వరం గ్రామంలో ఇళ్ల స్థలాల పై పూర్తి విచారణ చేపట్టి పేదలకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.